


# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY



ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
ఆవుల విజయభాస్కర రెడ్డి
ఆళ్లగడ్డ
9440232308,9494498787



PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర్ రెడ్డి మంగళవారం 12 ఏప్రిల్ 2022 సంపుటి : 03 సంచిక : 208 పేజీలు : 4 వెల : రూ 3-00


# కొలువు దీరిన కొత్త కేబినెట్

## సందడిగా 25 మంది మంత్రుల ప్రమాణ స్వీకారోత్సవం



విజయవాడ, ఏప్రిల్ 11, (న్యూస్ పల్స్)ఏపీ సీఎం జగన్ కేబినెట్ 2.0 కొలువు తీరింది. మంత్రులంతా వెలగపూడి సచివాలయం సమీపంలోని వేదికపై ప్రమాణ స్వీకారం చేస్తున్నారు. సరిగ్గా నిర్ణయించిన ముహూర్తంలోనే ప్రమాణం చేశారు. అందుకు.. తాత్కాలిక సచివాలయం మొదటి బ్లాకు వద్ద వేదికను ఇప్పటికే సిద్ధం చేశారు అధికారులు. ప్రమాణ స్వీకారం చేయనున్న మంత్రుల కుటుంబ సభ్యులకు ప్రత్యేకంగా సీటింగ్ సిద్ధం చేశారు. అందుకు కావాల్సిన పాస్‌లు కూడా జారీచేశారు అధికారులు. అక్షరక్రమంలో కొత్త మంత్రుల పేర్లను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సమీర్ శర్మ చదివారుఆ ప్రకారమే కొత్తవారితో గవర్నర్ ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమాణ స్వీకారం తర్వాత గవర్నర్, సీఎం, కొత్త, పాత మంత్రులు, అధికారులు తేనీటి విందులో పాల్గొన్నారు.దీర్ఘ కసరత్తు తరువాత టార్గెట్ -2024 కోసం సీఎం జగన్ కేబినెట్ రూపుదిద్దుకుంది. మొత్తం 25 మంది మంత్రుల్లో పాత వారు 11 మందికి అవకాశం దక్కగా.. కొత్తగా 14 మందికి అవకాశం ఇచ్చారు జగన్.

పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,ఆదిమూలపు సురేష్,నారాయణస్వామి,చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ,బొత్స సత్యనారాయణ,తానేటి వనిత,బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి,కారుమూరి నాగేశ్వరరావు,గుమ్మనూరు జయరాం,జోగి రమేష్ర,సీదిరి అప్పలరాజు,గుడివాడ అమర్‌నాథ్,షేక్ బేపారి అంజాద్ బాషా,అంబటి రాంబాబు,పినిపే విశ్వరూప్,ఉషశ్రీ చరణ్,ధర్మాన ప్రసాదరావు,విడదల రజిని,ఆర్.కె.రోజా,మేరుగ నాగార్జున,ముత్యాలనాయుడు,కొట్టు సత్యనారాయణ,పీడిక రాజన్నదొర,దాడిశెట్టి రాజా,కాకాని గోవర్ధన్ రెడ్డి

సందడిగా 25 మంది మంత్రుల ప్రమాణ స్వీకారోత్సవం

ఏపీలో కొత్త కేబినెట్ కొలువు దీరింది. 25 మంది మంత్రుల ప్రమాణ స్వీకారోత్సవం సందడిగా సాగింది. అంబటి రాంబాబు నుంచి మొదలు పెట్టి విడుదల రజని వరకు మంత్రులు ప్రమాణం చేశారు. ముగ్గురు మాత్రమే ఇంగ్లీష్‌లో ప్రమాణం చేశారు. ఆదిమూలపు సురేష్, ఉషశ్రీ చరణ్, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిలో ఇంగ్లీష్‌లో ప్రమాణం స్వీకారం చేశారు. మిగిలిన వారంతా తెలుగులోనే చేశారు. ఆ తర్వాత సీఎం జగన్‌కు, గవర్నర్‌కు ధన్యవాదాలు చెప్పారు.

మూడోసారి మంత్రిగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి..

పుంగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జగన్ 2.0 కేబినెట్‌లో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. 1989లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఏడుసార్లు ఎమ్మెల్యే, రెండుసార్లు మంత్రిగా పనిచేశారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గనులు శాఖ మంత్రిగా విధులు నిర్వహించారు.

ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్‌రెడ్డి అను నేను..

సర్వేపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఏపీ కేబినెట్‌లో నూతన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. 2019 నుంచి అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీ ఛైర్మన్‌గా ఉన్నారు. 2015 నుంచి కడప జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

ఏపీ నూతన కేబినెట్‌లోకి ఎమ్మెల్యే ఆర్కే రోజా..

నగరి ఎమ్మెల్యే ఆర్కే రోజు ప్రమాణ స్వీకారం చేశారు. నగరి నియోజకవర్గం ఎమ్మెల్యే ఆర్కే రోజా ఏపీ నూతన కేబినెట్‌లో నూతన మంత్రిగా ప్రమాణం చేశారు. 2014, 2019లో నగరి నుంచి గెలుపొందింది. 2020 నుంచి ఏపిఐఐసీ ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. 2004లో రాజకీయ అరంగేట్రం చేశారు.రోజా అసలు పేరు శ్రీలత రెడ్డి. 16-11 -1972న జన్మించారు. తండ్రి కుమారస్వామి రెడ్డి చిత్తూరు జిల్లా నుంచి హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. రోజా నాగార్జున యూనివర్సిటీలో పొలిటికల్ సైన్స్ నుంచి డిగ్రీ అందుకున్నారు. కొన్ని సంవత్సరాలు కూచిపూడి నృత్యాన్ని నేర్చుకున్నారు. బిఎస్‌సీ మొదటి సంవత్సరం చదువుతున్నప్పుడు ప్రేమ తపస్సు చిత్రం ద్వారా సినిమాలకు పరిచయమయ్యారు రోజా. దానికంటే ముందు తమిళచిత్రం చంబరతి చిత్రంలో నటించారు.ఆ సినిమా తమిళంలో మ్యూజికల్ హిట్. తెలుగులో చేమంతి కింద డబ్ చేశారు. ఆ సినిమాను ప్రముఖ ఛాయా గ్రహకుడు, దర్శకుడు అయిన ఆర్కే సెల్వమణి రూపొందించాడు. ఆయనతోనే ప్రేమలో పడిపోయిన రోజా పెద్దల అంగీకారంతో దంపతులయ్యారు. వీరికి కుమార్తె అన్షు మాలిక, కొడుకు కృష్ణ కౌశిక్ ఉన్నారు.

మంత్రిగా ఉషశ్రీ చరణ్ ప్రమాణం

కళ్యాణదుర్గం నియోజకవర్గ ఎమ్మెల్యే ఉషశ్రీ చరణ్ ఏపీ కేబినెట్‌లో నూతన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. 2019లో కళ్యాణదుర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు.

రెండో సారి మంత్రిగా నారాయణస్వామి..

డిప్యూటీ సీఎం కళత్తూరు నారాయణస్వామికి రెండో సారి మంత్రి పదవి దక్కింది. చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు నియోజకవర్గం ఎమ్మెల్యే నారాయణస్వామి ఏపీ కేబినెట్‌లో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. గత కేబినెట్‌లో ఎక్సైజ్ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. 2004లో సత్యవేడు నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2014, 2019లో గంగాధరనెల్లూరు నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించారు.



జగన్ 2.0 టీమ్‌లో కొట్టు సత్యనారాయణ ప్రమాణ స్వీకారం

తాడేపల్లిగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యే కొట్టు సత్యనారాయణ ఏపీ కేబినెట్‌లో నూతన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. 2004లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2019లో తాడేపల్లి గూడెం ఎమ్మెల్యేగా విజయం సాధించారు. సుదీర్ఘ రాజకీయ నేపథ్యం, నిరంతరం ప్రజలను వెన్నంటి ఉండే గుణంతో (మిగతా 4లో )

# ఆశావహుల్లో నిరసన జ్వాల

## రోడ్డెక్కిన అసమ్మతి జ్వాలలు



అమరావతి తొలి మంత్రివర్గం పదవీకాలం ముగుస్తుందనే చర్చ మొదలైన నాటినుంచి.. ఈ రోజు ప్రకటన వెలువడే వరకూ కేబినెట్లో చోటుకోసం ఎన్నో ఆశలు పెట్టుకున్నవారంతా.. తమ ఆశలు అడియాసలు అయ్యేసరికి తట్టుకోలేకపోతున్నారు. క్యాబినెట్ లో బెర్త్ దొరకని వారి అనుచర గణం చేస్తున్న ఆందోళనకు అంతే లేదు. కొందరు తమ పదవులకు రాజీనామా చేసేందుకు సిద్ధపడుతుండగా.. మరికొందరు రోడ్డెక్కి రచ్చ రచ్చ చేస్తున్నారు. కొత్త కేబినెట్లో చోటు దక్కకపోవడంతో పలువురు ఎమ్మెల్యేలు తీవ్ర నిరాశకు గురయ్యారు. మంత్రిపదవి దక్కని వారిలో పలువురు.. వివిధ రూపాల్లో నిరసన వ్యక్తం చేస్తుండగా.. వారి అనుచరులు ప్రత్యక్ష ఆందోళనకు దిగి రచ్చ రచ్చ చేస్తున్నారు.

బాలినేని అలక:ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన ఆదిమూలపు సురేశ్ను మంత్రివర్గంలో కొనసాగించి, తనను తొలగించిన నేపథ్యంలో బాలినేని తీవ్ర అసంతృప్తితో ఉన్నట్టు సమాచారం. స్వయంగా సజ్జల బాలినేని ఇంటికి వెళ్లి చర్చలు జరపినా.. ఆయన చల్లారలేదని తెలుస్తోంది. మరోవైపు బాలినేని అనుచరులు, మద్దతుదారులు ఆయన నివాసం వద్దకు చేరుకుని.. శ్రీనివాసులురెడ్డిని మంత్రివర్గంలో కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నారు. బాపట్ల జిల్లాలో బాలినేని శ్రీనివాసరెడ్డికి చోటు దక్కలేదని ఇంకొల్లు మండలం జెడ్పీటీసీ పదవికి భవనం శ్రీలక్ష్మి రాజీనామా చేశారు.

మాచర్లలో ఉద్రిక్తత: పల్నాడు జిల్లా మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి.. మంత్రి పదవి ఇవ్వకపోవడంపై ఆయన అభిమానులు, కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. నాలుగుసార్లు వరుసగా ఎమ్మెల్యేగా గెలిచినా రామకృష్ణారెడ్డి విషయంలో సర్కారు మొండిచేయి చూపడంపై మండిపడ్డారు. మాచర్ల రింగు రోడ్డులో ద్విచక్రవాహనం, టైర్లు తగులబెట్టి నిరసన తెలిపారు. పిన్నెల్లికి పదవి ఇవ్వకపోవడంపై మాచర్ల మున్సిపల్ ఛైర్మన్‌తోపాటు ఐదుగురు ఎంపీపీలు, ఐదుగురు జడ్పీటీసీలు, 65మంది ఎంపీటీసీలు, 31 మంది కౌన్సిలర్లు.. పదవులకు రాజీనామా చేశారు. అనంతరం ర్యాలీగా వెళ్లి పట్టణంలోని బస్టాండ్ కూడలిలో రాస్తారోకో నిర్వహించారు.

కోటంరెడ్డి కన్నీటి పర్యంతం:మంత్రి పదవి రాకపోవడంపై నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్రెడ్డి కన్నీటి పర్యంతం అయ్యారు. పార్టీకి రాజీనామా చేద్దామని వైకాపా కార్పొరేటర్లు, మండల నాయకులు నినాదాలు చేశారు. ఎమ్మెల్యేను ఓదార్చేందుకు ప్రయత్నించారు. మంత్రి పదవి రాకపోవడం బాధ కలిగించిందన్న కోటంరెడ్డి.. అంతిమంగా సీఎం జగన్ నిర్ణయం శిరోధార్యమన్నారు. వైకాపా నాయకులెవరూ రాజీనామాలు చేయవద్దన్నారు.

విజయవాడలో ఆందోళన:

విజయవాడ బందరు రోడ్డులో వైకాపా శ్రేణులు కొలుసు పార్థసారథి వర్గీయుల ఆందోళన చేపట్టారు. ఈ మేరకు విజయవాడలోని పార్టీ కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు. కొలుసు పార్థసారథికి మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెనమలూరు నుంచి వైకాపా నేతలు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు.

# ఏపీ మంత్రులకు శాఖల కేటాయింపులు



తాడేపల్లి: ఆంధ్రప్రదేశ్ కొత్త మంత్రులకు శాఖాల కేటాయింపు జరిగింది. సోమవారం ఉదయం మొత్తం 25 మంది మంత్రులుగా ప్రమాణం చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో వెంటనే మంత్రులకు శాఖలు కేటాయించారు. మొత్తం కేబినెట్‌లో ఐదుగురికి ఉపముఖ్యమంత్రులుగా అవకాశం ఇచ్చారు.ఆంధ్రప్రదేశ్ కొత్త మంత్రులు ప్రమాణం చేసిన విషయం తెలిసిందే. కొత్త కేబినెట్‌లో ఐదుగురికి డిప్యూటీ సీఎంలుగా అవకాశం కల్పించారు. రాజన్న దొర, కొట్టు సత్యనారాయణ, బూడి ముత్యాల నాయుడు, ఆంజాద్ బాషా, నారాయణ స్వామిలకు ఉప ముఖ్యమంత్రి హోదా కల్పించారు. అంబటి రాంబాబు : జలవనరుల శాఖఆంజాద్ బాషా : మైనార్టీ సంక్షేమ శాఖ (డిప్యూటీ సీఎం) ఆదిమూలపు సురేష్ : మున్సిపల్ శాఖ, అర్బన్ డెవలప్‌మెంట్‌బొత్స సత్యనారాయణ : విద్యాశాఖబూడి ముత్యాల నాయుడు : పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ (డిప్యూటీ సీఎం)బుగ్గన రాజేంద్రనాథ్ : ఆర్థిక, ప్రణాళిక శాఖ, స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ట్రైనింగ్, వాణిజ్య పన్నులు, అసెంబ్లీ వ్యవహారాల శాఖలుచెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ : బీసీ సంక్షేమ, సినిమాటోగ్రఫీ, సమాచార, పౌర సంబంధాల శాఖదాడిశెట్టి రాజా (రామలింగేశ్వర రావు) : రోడ్లు, భవనాల శాఖధర్మాన ప్రసాదరావు : రెవెన్యూ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్‌గుడివాడ అమర్‌నాథ్ : పరిశ్రమల శాఖ, ఐటీ శాఖ, మౌలిక వసతులు, పెట్టుబడులు, వాణిజ్య శాఖగుమ్మనూరు జయరాం : కార్మిక శాఖ, ఎంప్లాయిమెంట్ శాఖ, ట్రైనింగ్ అండ్ ఫ్యాక్టరీస్ శాఖజోగి రమేష్ : గృహనిర్మాణ శాఖకాకాణి గోవర్ధన్‌రెడ్డి : వ్యవసాయం, సహకార, మార్కెటింగ్ శాఖకారుమూరి వెంకట నాగేశ్వరరావు : పౌర సరఫరాలు, వినియోగదారుల శాఖకొట్టు సత్యనారాయణ : దేవాదాయ శాఖ (డిప్యూటీ సీఎం)నారాయణ స్వామి : ఎక్సైజ్ శాఖ (డిప్యూటీ సీఎం)ఉషశ్రీ చరణ్ : స్త్రీ శిశు సంక్షేమ శాఖమేరుగ నాగార్జున : సాంఘిక సంక్షేమ శాఖ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి : విద్యుత్, సైన్స్ అండ్ టెక్నాలజీ, అటవీ-పర్యావరణ శాఖ, భూగర్భ గనుల శాఖపినిపే విశ్వరూప్ : రవాణా శాఖరాజన్న దొర : గిరిజన సంక్షేమ శాఖ(డిప్యూటీ సీఎం)ఆర్కే రోజా : టూరిజం, సాంస్కృతిక, యువజన శాఖసీదిరి అప్పలరాజు : పశుసంవర్ధక శాఖ, మత్స్య శాఖతానేటి వనిత : హోంశాఖ, ప్రకృతి విపత్తుల నివారణవిడదల రజిని : ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, వైద్యవిద్య శాఖలు వీళ్లలో అంజాద్ బాషా, ఆదిమూలపు సురేష్, బొత్స సత్యనారాయణ, బుగ్గన రాజేంద్రనాథ్, చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, గుమ్మనూరు జయరాం, నారాయణ స్వామి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పినిపే విశ్వరూప్ , సీదిరి అప్పలరాజు, తానేటి వనితలు రెండోసారి మంత్రులుగా అవకాశం దక్కించుకున్నారు.

# అప్పుడు పాస్‌పోర్ట్ .. ఇప్పుడు బియ్యం దందా: బండి సంజయ్



హైదరాబాద్: వడ్లు కొనకుంటే కేసీఆర్ గద్దె దిగాలని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్‌కు వయసు మీద పడి సోయి తప్పి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఆర్టీసీ చార్జీలు, కరెంట్ బిల్లుల నుంచి..డైవర్ట్ చేసేందుకు కేసీఆర్ ఢిల్లీ వెళ్లారని చెప్పారు. కమిషన్లకు టీఆర్ఎస్ నేతలు బాగా రుచి మరిగారని మండిపడ్డారు. కేసీఆర్ ఒక పాస్ పోర్ట్ బ్రోకర్ అని ఆరోపించారు. పత్తి, మిర్చి ధర పెరగడానికి కారణం కేంద్రమేనని స్పష్టం చేశారు. రైతు సమన్వయ సమితులు ఏమయ్యాయి? అని ప్రశ్నించారు. కేసీఆర్‌కు మందులో సోడా పోసేవాళ్లకు.. సమన్వయ సమితుల బాధ్యతలు ఇచ్చారని చెప్పారు. ఇసుక, పాస్‌పోర్ట్ దందాలు చేశారని , ఇప్పుడు బియ్యం దందా చేస్తున్నారని బండి సంజయ్ దెప్పిపోడిశారు.

# బీసీలను మోసగిస్తున్న జగన్: యనమల



అమరావతి: బీసీల్లో నలుగురికి మంత్రి పదవులిస్తే.. బీసీలందరికీ మేలు జరుగు తుందా? అని టీడీపీ నేత యనమల రామ కృష్ణుడు ప్రశ్నించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీసీల కోసం ఎన్టీఆర్ టీడీపీని స్థాపించారన్నారు. సంక్షేమ పథకాల్లో 20 శాతం రిజర్వేషన్లు కల్పించారని చెప్పారు. టీడీపీ ఏర్పడక ముందు బీసీలకు గుర్తింపే లేదన్నారు.రిజర్వేషన్లు 24 శాతానికి తగ్గించి..బీసీలకు జగన్‌రెడ్డి అన్యాయం చేశారని మండిపడ్డారు.బీసీల నిధులను జగన్‌రెడ్డి దారి మళ్లిస్తున్నారని యనమల రామకృష్ణుడు వ్యాఖ్యానించారు.

# జ్యోతిరావు పూలేకు సీఎం జగన్ నివాళి



తాడేపల్లి: మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం క్యాంప్ కార్యాలయంలో నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ నగర పాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఆప్కో ఛైర్మన్ చిల్లపల్లి మోహనరావు పాల్గొన్నారు.

# సంపాదకీయం

మంగళవారం 12 ఏప్రిల్ 2022

## ప్రతి పక్షాల ఐక్యత సాధ్యమేనా

ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు, ముఖ్యంగా ఉత్తరప్రదేశ్‌లో వరుసగా రెండోసారి బిజెపి ఎన్నిక కావడం దేశంలోని ప్రతిపక్షాలకు ఒకింత నిరాశ కలిగించాయి. ఎన్నికల ఫలితాలు వచ్చే వరకు దేశంలో ఇక బిజెపి బలహీనపడుతున్నదని, ఓటర్లపై ప్రధాని నరేంద్ర మోడీ ప్రభావం తగ్గుతున్నదనే అంచనాతో పరుగులో ఎవ్వరు ముందుండే ప్రధాని పదవిని అందుకోవాలో అనుకొంటూ పలువురు ప్రతిపక్ష నాయకులు తొందరపడ్డారు. ఎవ్వరికీ వారుగా తన నాయకత్వంలో కూటములకు ఎత్తుగడలు వేస్తూ వచ్చారు. మార్చి లోనే బిజెపియేతర ముఖ్యమంత్రుల సమావేశం ఏర్పాటు చేయబోతున్నట్లు తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వంటి వారు ప్రకటించారు. అయితే ఎన్నికల ఫలితాల తర్వాత వారెవ్వరూ ఆ విషయమై మాట్లాడటం లేదు. బిజెపిని ఓడించాలి అంటే ప్రతిపక్షాలు మరింతగా కసరత్తు చేయాలి అంటూ ఫలితాల అనంతరం ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ హితవు చెప్పారు. తాజాగా, మరోసారి బిజెపియేతర పార్టీల కూటమి అవసరమంటూ ఒక్కొక్కరు మాట్లాడటం ప్రారంభించారు. మొదటగా కేరళలో జరుగుతున్న సిపిఎం కాంగ్రెస్ సందర్భంగా ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ఈ పిలుపిచ్చారు. బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లను ఒంటరి చేయడం కోసం అందరూ కలవాలని స్పష్టమైన సంకేతం ఇచ్చారు. అప్పటి వరకు వామపక్షాలు ఏవీ ఉమ్మడి కూటమి పట్ల ఆసక్తి చూపడం లేదు. ఏచూరి ప్రకటన చేసిన రెండు రోజులకు మొదటిసారిగా కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ సహితం బిజెపియేతర శక్తుల కూటమి ఏర్పాటుకు చర్చలు జరుగుతున్నాయని, దాని స్వరూపం ఏ విధంగా ఉండాలో చర్చిస్తున్నామని ప్రకటించారు. మొదటిసారిగా కాంగ్రెస్ నుండి అటువంటి ప్రకటన రావడం గమనార్హం. ఇప్పటి వరకు బిజెపి బలహీనపడితే ఎట్లాగూ తమకే అధికారం అనే ధీమాతో కాంగ్రెస్ నేతలు ఉంటూ వచ్చారు. మొదటిసారిగా, యుపిఎ కాకుండా మరో విస్తృత కూటమి అవసరాన్ని గుర్తించినట్లు కూడా ఆయన ప్రకటన వెల్లడి చేస్తుంది. ప్రతిపక్షాల బలహీనతలే బిజెపికి బలంగా మారుతున్నట్లు యుపితో సహా అన్ని రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు స్పష్టం చేస్తుండటం నుండి వీరు గుణపాఠం నేర్చుకున్నట్లు కనిపిస్తున్నది. ముఖ్యంగా ఇప్పటి వరకు కాంగ్రెస్ అనుసరిస్తున్న 'పెద్దన్న' ఆధిపత్య ధోరణి కారణంగా మమతా బెనర్జీ, అరవింద్ కేజ్రీవాల్, కెసిఆర్ వంటి వారు తమ దారి తాము చూసుకోవాలనే ఆలోచనలు వ్యక్తం చేస్తూ వస్తున్నారుకేవలం ఈ అవగాహన సీట్ల సర్దుబాటుకు మాత్రమే పరిమితం కాకూడదని, విధానపరంగా ఉమ్మడి వైఖరి అనుసరించడంతో పాటు, ప్రజా సమస్యలపై ఉమ్మడి ఆందోళనలు చేపట్టడం ద్వారా మాత్రమే ప్రజల విశ్వాసం చూరగొనగలరని గ్రహించవలసి ఉంటుంది. పొరుగున ఉన్న శ్రీలంక, పాకిస్థాన్ వంటి దేశాలు తీవ్ర ఆర్థిక సంక్షోభాలను ఎదుర్కొంటున్నాయి. భారత్‌లో పరిస్థితులు సహితం అందుకు భిన్నంగా లేవు. ప్రజల నుండి పెద్ద ఎత్తున పన్నులు వసూలు చేస్తూ, ప్రభుత్వం చేస్తున్న ఖర్చులు తగ్గిపోతూ వస్తున్నాయి. ప్రపంచంలోనే అత్యధికంగా ఎల్‌పిజి గ్యాస్ ధరలు భారత్‌లో ఉన్నాయి. పెట్రోల్, డీసెల్ ధరలు సహితం ఆందోళనకరంగా ఉన్నాయి. వీటి ధరల ప్రభావం మిగిలిన అన్ని వస్తువులపై పడుతుంది. మరోవంక, ఆర్థిక వృద్ధి ఆందోళనకరంగా ఉండగా, ఉపాధి అవకాశాలు మృగ్యమైపోతున్నాయి. పారిశ్రామిక ఉత్పత్తిలో చెప్పుకోదగిన పురోగతి సాధింపలేకపోతున్నాము. దానితో ఉద్యోగ కల్పన తగ్గిపోతున్నది. ప్రపంచంలో మరే స్వేచ్ఛా ఆర్థిక విధానాలు అనుసరించే దేశాలలో లేని విధంగా ప్రభుత్వం అనుసరిస్తున్న 'సరళీకృత' విధానాలు కేవలం ఇద్దరు లేదా ముగ్గురు, అంటే ఎంపిక చేసిన పారిశ్రామికవేత్తలకు మాత్రమే ప్రయోజనం కలిగిస్తున్నాయి. ప్రభుత్వ విధానాలలో పారదర్శకత ఉండడం లేదువ్యవసాయ ఆదాయాన్ని రెట్టింపు చేస్తాం, దేశ ఆర్థిక వ్యవస్థను 5 ట్రిలియన్ డాలర్లకు తీసుకువెడతాం అంటూ ఇదివరలో ఘనంగా ప్రచారం చేసుకున్న ప్రభుత్వంలోని పెద్దలు ఇప్పుడు ఆ విషయాలే ప్రస్తావించడం లేదు. కనీసం నీతి ఆయోగ్ వంటి సంస్థలలో ఎవ్వరు అటువంటి ఆలోచనలు జరుగుతున్నట్లు, ప్రణాళికలు రూపొందించినట్లు కూడా చెప్పడంలేదు. మన ఎగుమతులు 400 మిలియన్ కోట్లకు చేరుకున్నాయని ప్రచారం చేసుకొంటున్న నేతలు దిగుమతులు కూడా పెరగడం గురించి ఎక్కడా మాట్లాడటం లేదు. చైనాపై వాణిజ్య వ్యవహారాలలో ఆధారపడటం దేశ భద్రత దృష్ట్యా ప్రమాదకరం అని గతంలో జాతీయ భద్రతా సలహాదారుడు అజిత్ దోవల్‌తో సహా పలువురు హెచ్చరించారు. కానీ చైనా నుండి దిగుమతులు గరిష్ఠంగా పెరుగుతూనే ఉన్నాయి. వాటిని తగ్గించే వ్యూహం లేదా ప్రణాళిక ప్రభుత్వంలో కనబడటం లేదు. మరోవంక మన విద్యుత్ గ్రిడ్ లపై చైనా హాకర్స్ కన్నుపడినట్లు గత ఏడాదే స్వయంగా మహారాష్ట్ర ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసినా కేంద్ర ప్రభుత్వం నుండి తగు స్పందన ఉండటం లేదు. ఇంగ్లీష్ స్థానంలో హిందీని హిందీయేతరులు కూడా వాడాలని హోం మంత్రి అమిత్ షా అంటే డిఎంకె నేతలు తప్ప మరెవ్వరూ తగురీతిలో స్పందించిన దాఖలాలు లేవు. బంగ్లాదేశ్ పాకిస్థాన్ నుండి విడిపోవడానికి ప్రధాన కారణంగావారి బెంగాల్ భాషను కాదని ఉర్దూను అక్కడి ప్రజలపై రుద్దే ప్రయత్నం కర్కశంగా నాటి పాకిస్థాన్ ప్రభుత్వం చేయడమే అనే అంశాన్ని ఈ సందర్భంగా మరచిపోవడం ప్రమాదకరం కాగలదు. హిందీని కేవలం అనుసంధాన భాషగా మాత్రమే రాజ్యాంగంలో పేర్కొన్నారు. రాజ్యాంగంలో గురించిన అన్ని భాషలు కూడా జాతీయ భాషలే. హిందీని ఇతర రాష్ట్రాలపై రుద్దే సమయంలో హిందీ రాష్ట్రాలలో ఇతర భాషలకు ఎటువంటి ఆదరణ లభిస్తుందో గుర్తించవలసి ఉంటుంది. స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలోనే త్రిభాషా సూత్రం ఏర్పాటు చేసుకున్నాం. కానీ క్రమంగా ఆ సూత్రాన్ని సమాధి చేసాము. ఎన్‌సిపి అధినేత శరద్‌పవర్ వంటి వారు మాత్రమే సూత్రబద్ధమైన వైఖరి అవలంబిస్తున్నారని చెప్పవచ్చు. వయసు రీత్యా కావచ్చు లేదా తన పార్టీ పరిధి అంత విస్తృతంగా లేకపోవడం వల్లన కావచ్చు యుపిఎకు గాని, మరే ఇతర ప్రతిపక్ష కూటమికి గాని నాయకత్వం వహించబోనని తేల్చి చెప్పారు. వాస్తవానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతో ఆయనకు చాలా మంది బిజెపి నాయకులకు లేనంతటి సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. అయినా విధానపరంగా వ్యతిరేకిస్తున్నామని స్పష్టంగా చెప్పారు. బిజెపి ఓటమికి తన వంటి కృషి చేస్తానని కూడా చెప్పారు. బిజెపి ఎన్ని అస్త్రాలు ప్రయోగించినా మహారాష్ట్రలో ప్రస్తుతం ఉద్ధవ్ థాకరే నేతృత్వంలోని ప్రభుత్వం రెండేళ్లకు పైగా, ఒడిదొడుకులు లేకుండా అధికారంలో కొనసాగడానికి ఆయన మార్గదర్శకత్వమే కారణం అని చెప్పవచ్చు.

# వెబ్ సైట్ తప్పులు....

గుంటూరు, ఏప్రిల్ 11,గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ లో పన్నుల పరంపర చిత్రవిచిత్రంగా కొనసాగుతోంది. ఆన్ లైన్ లోపాలతో వెబ్ సైట్లు పనిచేయకపోవడంతో ఖాళీ స్థలాలకు ఇంటి పన్నులు, ఇళ్లకు ఖాళీ స్థలాల పన్నులు వసూలు చేస్తున్నారు అధికారులు. ముఖ్యంగా సీడీఎంఏ వెబ్ సైట్ లోపాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. లోపాలను సరిదిద్దాల్సిన అధికారులు పట్టీపట్టనట్లు వ్యవహరించడంతో అందుబాటులో టెక్నాలజీ ఉన్నా ప్రజలకు తిప్పలు తప్పడం లేదు.గుంటూరు కార్పొరేషన్ పరిధిలో ఇంటి పన్ను నిర్ధారించే వెబ్ సైట్ పనిచేయకపోవడంతో ప్రజలు పెద్దఎత్తున ఇబ్బందులు పడుతున్నారు. ఆన్లైన్ లో ఖాళీ స్థలం నుంచి ఇంటి పన్ను మ్యుటేషన్ అయ్యే వెబ్ సైట్ గత ఏడు నెలల నుంచి పనిచేయడం లేదు. కార్పొరేషన్ లోని రెవెన్యూ విభాగానికి సంబంధించిన మరికొన్ని వెబ్ సైట్లు పనిచేయకపోవడంతో ప్రజలు ఇబ్బందితో పాటు నష్టాలకు గురవుతున్నారు. కావాలనే అధికారులు ఆదాయ వనరులు సమకూర్చుకునేందుకు ఆన్లైన్ సర్వీస్ లు నిలిపివేసారాన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. సంవత్సరం అక్టోబర్ నెల నుంచి ఖాళీ స్థలం నుంచి ఇంటిపన్నుకి మారే ఆన్లైన్ సర్వీస్ అందుబాటులో రాకపోవడంతో గుంటూరు నగరంలో ముఖ్యంగా మారుమూల ప్రాంతాల్లోని నివాస గృహాలు, గృహ సముదాయాలు నిర్మిస్తున్న గృహ యజమానులు బిల్డర్ ల నుండి నుంచి ప్లాట్లు కొనుగోలు చేసిన ఇంటి యజమానులు తీవ్ర స్థాయిలో ఇబ్బందులు పడుతున్నారు.సాధారణంగా ఒక ఇల్లు నిర్మించాలంటే ఇంటి స్థలానికి ఖాళీ స్థలం పన్ను వేయించాలి. తర్వాత బిల్డింగ్ ప్లాన్ టౌన్ ప్లానింగ్ అధికారులు మంజూరు చేస్తారు. ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత హౌస్ టాక్స్ అమల్లోకి వస్తుంది.సాధారణంగా ఇంటి డాక్యుమెంట్ వ్యాల్యూ ని బట్టి ఆరు నెలలకు వంద గజాల ఖాళీ స్థలానికి సుమారు పదిలక్షల విలువకు 0.25 శాతం పన్ను చొప్పున టాక్స్ వేస్తారు. ఆరు నెలకి 2500 రూపాయల టాక్స్ పడుతుంది. అదే వంద గజాల స్థలంలో ఇంటి పన్ను

### ఇబ్బందులు పడుతున్న జనాలు

వేస్తే ఆరు నెలలకు వెయ్యి రూపాయలలోపు టాక్స్ ఉంటుంది. కానీ ఇప్పుడు గుంటూరు కార్పొరేషన్ పరిధిలో ఉన్న గోరంట్ల, పెదపలకలురు, ఇన్నర్ రింగ్ రోడ్డు లాంటి ఎక్స్టెంట్ ప్రాంతాలలో నిర్మించుకున్న భవనాలకు గతంలో మాదిరి గానే ఖాళీ స్థలాల పన్నులు పడుతున్నాయి. భవనాలు నిర్మించుకునేటప్పుడు ప్లానింగ్ తీసుకునేటప్పుడు తాము పన్నులు కట్టామని ఇప్పుడు భవనాలు నిర్మించుకున్నా సరే టాక్స్ ల మోత మోగిస్తున్నారని అంటున్నారు ప్రజలు.ఈ తరహా అదనపు టాక్స్ కడుతున్న వాళ్లు గుంటూరు కార్పోరేషన్ పరిధిలో వేల సంఖ్యలో ఉన్నారు. ప్రతి నెల కార్పొరేషన్ కి వేకెంట్ లాండ్ నుండి హౌస్ టాక్స్ కన్వర్షన్ కి వచ్చే దరఖాస్తులు వందల సంఖ్యలో ఉంటున్నాయి. ఆన్లైన్ సర్వీస్ లు అందుబాటులో లేక పోవడంతో గత అక్టోబర్ నుండి ఈ తరహా కన్వర్షన్ దరఖాస్తు దారులు ఎదురు చూపులు చూస్తున్నారు. ఇంటి పన్ను వేస్తేనే ఆ ఇంటికి నీటి కుళాయి, డోర్ నంబర్ తో పాటు సచివాలయంలో మాపింగ్ వంటి సేవలు లభిస్తాయి. ప్రస్తుతం కన్వర్షన్ సైట్ ఆగి పోవడం తో ఒక్క మాటలో చెప్పాలి అంటే గృహాలు, గృహ సముదాయాలలో నివసించే ప్రజలు భవనం లేని స్థల యజమానిగా మిగిలిపోతారు . ఈ విషయం పై అధికారులను దరఖాస్తు దారులు ఎన్నిసార్లు అభ్యర్థించిన ఆన్లైన్ సైట్లు ఆగిపోతే మేమేం చేయాలంటూ సమాధానం వస్తుంది తప్ప దీనికి కారణం ఏంటో జవాబు లేని ప్రశ్నగా మిగిలిపోతుంది.అయితే కార్పొరేషన్ల ఆదాయం పెంచుకోవటానికి రాష్ట్ర స్థాయి అధికారులు సైట్ నిలిపివేశారని, లేదంటే ఆరు నెలల కాలంగా ఒక వెబ్ సైట్ టెక్నికల్ ఎర్రర్ సరి దిద్దలేని పరిస్థితుల్లో అధికార యంత్రాంగం ఉందా ? అన్న అనుమానాలు ప్రజలలో వ్యక్తం అవుతున్నాయి. వీటికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఆన్లైన్ సర్వీస్ అందించే అధికారులపై వుంది.

# దూకుడు పెంచిన సీఎం

గుంటూరు, ఏప్రిల్ 11, ఆంధ్రప్రదేశ్ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఈ మధ్య దూకుడు పెంచారు.. ఓవైపు మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణపై దృష్టిసారించిన ఆయన.. పాత మంత్రుల్లో ఎవరికి అవకాశం ఇవ్వాలి.. ఎవ్వరికి పార్టీ బాధ్యతలు అప్పగించాలి.. కొత్తవారు ఎవరైనా మంత్రులుగా బెటర్, సామాజిక సమీకరణలతో ఎవరికి అవకాశం ఇస్తే బాగుంటుంది అనే విషయాలపై కసరత్తు చేస్తున్నారు.. మరోవైపు ప్రత్యర్థులపై పదునైన మాటలతో విరుచుకుపడుతున్నారు. గత రెండ్రోజులు నుంచి బహిరంగ సభల్లో విమర్శల ధోరణి మార్చారు. హస్తిన పర్యటనకు వెళ్లి వచ్చిన తర్వాత విపక్ష నేతలపై విమర్శలు గుప్పిస్తున్నారు.. అయితే, ఈ దూకుడు వెనుక వ్యూహం ఏమైనా ఉందా? అనే చర్చ సాగుతోంది.ముఖ్యమంత్రి మాటల్లో వాడి, వేడి పెరిగింది. ప్రత్యర్థులపై విమర్శల్లో దూకుడు పెంచారు. నర్సరావుపేట బహిరంగ సభలో ప్రతిపక్షాలపై హాట్ కామెంట్లు చేశారు సీఎం. అసూయతో రగిలిపోతే తొందరగా బీపీ వస్తుందని, టికెట్ తీసుకుంటారు అంటూ చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. జగనన్న వసతి దీవెన కార్యక్రమం కోసం నంద్యాల వెళ్లిన సీఎం బహిరంగ సభలో మరో అడుగు ముందుకు వేశారు. దేవుడి దయ, ప్రజల దీవెన ఉంటే తనని ఎవరూ ఏమీ చేయలేరన్నారు.. అంతెందుకు.. ఏమీ పీకలేరని కూడా వ్యాఖ్యానించారు.. అయితే, ప్రతిపక్ష నాయకుడిగా జగన్ స్పీచ్‌లను ఇప్పుడు పార్టీ వర్గాలు గుర్తు చేసుకుంటున్నాయి. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇప్పటివరకు జగన్ దాదాపుగా ఆచితూచి మాట్లాడుతూ వచ్చారు. వచ్చే రెండేళ్లు పార్టీని, ప్రభుత్వాన్ని ఎన్నికల దిశగా నడిపించేందుకు వ్యూహాలు సిద్ధం చేసుకుంటున్న జగన్? బహిరంగ సభల్లోనూ.. ఉపన్యాసాల్లో రాజకీయ విమర్శలు ప్రారంభించారని పార్టీ నేతలు విశ్లేషిస్తున్నారు. విమర్శలు, ప్రతివిమర్శల్లో పదను పెంచి ఎన్నికల మూడ్‌లోకి తీసుకెళ్తున్నట్లు భావిస్తున్నారు. అటు కార్యకర్తలు, కిందిస్థాయి నాయకుల్లోనూ జోష్ పెరుగుతుంది. ఈ అన్ని లెక్కలు వేసుకునే సీఎం జగన్ ఉపన్యాసాల శైలి మార్చారని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇక, సీఎం వైఎస్ జగన్ ఫ్రస్టేషన్‌లో ఉన్నారని.. అందుకే ఊగిపోతున్నారంటూ విమర్శలు గుప్పించేవారు కూడా లేకపోలేదు.

# మళ్లీ మొదటికి పునర్విభజన

విజయవాడ, ఏప్రిల్ 11,ఆంధ్రప్రదేశ్ పునర్విభజన శాస్త్రీయంగా జరగలేదా? భవిష్యత్తులో ఇతర రాష్ట్రాలను విభజించాల్సి వచ్చినప్పుడైనా ఇలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా స్పష్టమైన మార్గదర్శకాలను దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు జారీ చేయాల్సిన అవసరం ఉందా? ఏపీ పునర్విభజనపై మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ దాఖలు చేసిన సవరణ పిటిషన్ ను భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ నేతృత్వంలోని సుప్రీం ధర్మాసం విచారణకు సానుకూలత వ్యక్తం చేయడంతో ఏపీ విభజనలో శాస్త్రీయత లేదన్న అంశం మళ్లీ తెరపైకి వచ్చింది. ఉండవల్లి దాఖలు చేసిన సవరణ పిటిషన్ ను సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ, జస్టిస్ కృష్ణమురారి, జస్టిస్ హిమా కోహ్లీలతో కూడిన ధర్మాసనం విచారణకు స్వీకరించింది. ఉండవల్లి తరఫున న్యాయవాదులు ప్రశాంత్ భూషణ్, అల్లంకి రమేశ్ వాదిస్తున్నారు. ఆంధ్రదేశ్ విభజనలో శాస్త్రీయత లేదని, విభజన చట్టాన్ని కొట్టివేయాలంటూ ఉండవల్లి అరుణ్ కుమార్, మరి కొందరు 2014లోనే వందకు పైగా పిటిషన్లను సుప్రీంకోర్టులో దాఖలు చేశారు. ఆ సమయంలో జస్టిస్ హెచ్ఎల్ దత్తు ప్రతివాదులకు నోటిసులు కూడా జారీ చేశారు. కానీ అప్పుడు ఎందుకో విచారణ మాత్రం జరగలేదు. విభజన కారణంగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్ కు కేంద్రం ఆర్థిక సాయం చేయాలని కోరుతూ ఉండవల్లి తన తొలి పిటిషన్ లో సుప్రీంకోర్టును అభ్యర్థించారు. అయితే.. తొలి పిటిషన్ లోని ఆర్థిక సాయం అంశాన్ని మార్చి గత జనవరిలో సవరణ పిటిషన్ దాఖలు చేశారు. ఏదో ఒక రోజు ఈ పిటిషన్ విచారణకు కేటాయించాలని ఉండవల్లి తరఫు న్యాయవాదులు సుప్రీంకోర్టును అభ్యర్థించారు. అందుకు సీజేఐ జస్టిస్ ఎన్వీరమణ సానుకూలంగా స్పందించారు. త్వరితగతిన విచారణ జరిపేందుకు తేదీ కేటాయిస్తామని చెప్పారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 370 (డి)(10) ఉన్నంతవరకూ ప్రత్యేక తెలంగాణ ఏర్పాటుకు అవకాశమే లేదని రాజ్యాంగాన్ని బాగా ఔపోసన పట్టిన నిపుణులు చెబుతుండడం గమనార్హం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం విభజిస్తున్నట్లు అప్పటి యూపీఏ ప్రభుత్వం పేర్కొంది. అయితే.. ఆర్టికల్ 3తో సహా అన్ని ఆర్టికల్స్ నూ ఆర్టికల్ 370 (డి)(10) చేస్తుందని వారు వివరిస్తున్నారు. ఆర్టికల్ 370 (డి)(10) ను పరిగణనలోకి తీసుకోకుండానే ఆర్టికల్ 3 ప్రకారం రాష్ట్రాన్ని విభజించడాన్ని మోసం చేసినట్లే అని నిపుణులు వివరిస్తున్నారు. రాజ్యాంగంలోని మోసం ఏమిటంటే.. కేంద్ర ప్రభుత్వం మన రాజ్యాంగాన్ని సవరించడానికి నిర్దేశించిన విధానం అనుసరించకుండానే ఏపీ విభజన చట్టంలోని సెక్షన్ 97 ద్వారా రాజ్యాంగంలోని ఆర్టికల్ 371 (డి)ని సవరించడాన్ని వారు వెలెత్తి చూపిస్తున్నారు. 1950 నుంచీ

కూడా భారత రాజ్యాంగ సవరణలలో ఇలాంటి మోసం జరగలేదనే విషయాన్ని వారు ఉటంకిస్తున్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 371 (ఇ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సెంట్రల్ యూనివర్శిటీ స్థాపన కోసం ఉద్దేశించి పొందుపరిచినట్లు నిపుణులు చెబుతున్నారు. అయితే.. ఈ 371 (ఇ) ఆర్టికల్ ను అనుసరించి ఏపీలో ఉండాల్సిన సెంట్రల్ వర్శిటీ రాజ్యాంగ విరుద్ధంగా విభజన తర్వాత ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న విషయం వారు ప్రస్తావిస్తుండడం గమనార్హం. వాస్తవానికి ఈ ఆర్టికల్ ను సవరించాలంటే పార్లమెంటులో మూడింట రెండు వంతుల మెజారిటీతో పాటు దేశంలోని సగం రాష్ట్రాల ఆమోదం తప్పనిసరి. కానీ ఏపీ విభజన సమయంలో అప్పటి ప్రభుత్వం ఇవేవీ పట్టించుకోకుండా ఇష్టం వచ్చిన రీతిలో విడగొట్టిందని వారు అంటున్నారు. ఇలా చూసినా ఏపీ విభజన చట్టం రాజ్యాంగ విరుద్ధమని రాజ్యాంగ నిపుణులు విశ్లేషిస్తుండడం విశేషం. విభజన చట్టంలో విభజిత ఆంధ్రప్రదేశ్ కు అన్యాయం జరిగిందని ఇప్పటికైనా తేటతెల్లం అవుతుందో లేదో.. సుప్రీం ధర్మాసం దీనిపై ఎలాంటి తీర్పు వెలువరిస్తుందో వేచి చూడాల్సి ఉంది.

# తూడా పదవితో సర్దుకున్న చెవిరెడ్డి

తిరుపతి, ఏప్రిల్ 11, చిత్తూరు జిల్లాలో మంత్రి పదవుల ఆశావాహుల నుంచి ఒకరు తప్పుకున్నారు. తనకు మంత్రి పదవి వద్దు.. తుడా ఛైర్మన్ పదవే ముద్దన్న.. చెవిరెడ్డి విజ్ఞప్తిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరిశీలించారు. ఆయన కోరుకున్నట్లుగానే తుడా ఛైర్మన్ పదవిని మరో రెండేళ్లు కట్టబెడుతూ ఉత్తర్వుల జారీ చేశారు. మరో రెండేళ్ల పాటు తుడా ఛైర్మన్‌గా చివిరెడ్డి కొనసాగనున్నారు. దీంతో ఇప్పటి వరకు చిత్తూరు జిల్లాలో మంత్రి పదవి అశిస్తున్న అశావాహుల జాబితా నుంచి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తప్పుకున్నట్లైంది.తిరుపతి అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ ఛైర్మన్ గా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని కొనసాగిస్తూ సీఎం జగన్ నిర్ణయం తీసుకున్నారు. తుడా ఛైర్మన్ గానే కొనసాగుతానని చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేసిన విజ&జప్తిని స్వీకరించారు సీఎం జగన్. తనకు మంత్రి పదవి ఇష్టం లేదని.. తుడా ఛైర్మన్ గానే కొనసాగుతానంటూ చెవిరెడ్డి చేసిన విజ్ఞప్తిని పరిశీలించారు ముఖ్యమంత్రి జగన్. దీంతో ఆయన పదవిని మరో రెండేళ్లు పొడిగించింది ప్రభుత్వం. ఈమేరకు పురపాలకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీలక్ష్మి ఉత్తర్వులు జారీ చేశారు.చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తుడా ఛైర్మన్ పదవి కాలం 2022 జూన్ 12తో ముగియనుంది. అయితే రెండు నెలల గడువు ఉన్నప్పటికీ.. ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న మంత్రి పదవుల ఉత్కంఠతకు ఫుల్ స్టాప్ పెట్టేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు సీఎం జగన్ మోహన్ రెడ్డి. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మంత్రి రేసులో ఉన్నట్లు వార్తలు వచ్చినప్పటికీ.. ఆయన మాత్రం తనకు తుడా ఛైర్మన్ పదవే కావాలని సీఎం వద్ద పట్టుబట్టడంతో.. మంత్రి పదవి రేసుకు తెర దించుతూ రెండు నెలలముందే చెవిరెడ్డి పదవిని కొనసాగిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది రాష్ట్ర ప్రభుత్వం.దీంతో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తుడా ఛైర్మన్ గా 2022 జూన్ 12 నుంచి 2024 జూన్ 12 వరకు మరో రెండేళ్ల పాటు కొనసాగనున్నారు. తాను ఆశించినట్లు తుడా ఛైర్మన్ పదవి కట్టబెట్టడంతో సీఎం జగన్ కు చెవిరెడ్డి భాస్కర్ కృతజ్ఞతలు తెలిపారు. తుడా ఛైర్మన్ గా కొనసాగుతూనే జిల్లాలో పార్టీ గెలుపునకు కృషి చేస్తానని చెవిరెడ్డి? సీఎం జగన్ వద్ద చెప్పినట్లు వార్తలు వినిపిస్తున్నాయి.

# కరెంట్ కోతలు ఇంకెన్నాళ్లు

ఏలూరు, ఏప్రిల్ 11, ఏపీ నుంచి పారిపోదామని చూస్తున్నారంతా. ప్రజలు ఇప్పటికే హైదరాబాద్ బాట పట్టేశారు. బంధువులకు ఫోన్లు చేసి.. ఈ వేసవి సెలవుల్లో మీ ఇంటికి వస్తామంటూ బతిమిలాడుకుంటున్నారు. కాస్త డబ్బులు ఉన్నోళ్లైతే.. సమ్మర్ టూర్లకు ప్లాన్ చేసుకుంటున్నారు. ఎందుకంటే వారు ఏపీలో ఉండలేకపోతున్నారు కాబట్టి. రోజంతా.. పదే పదే.. ఎడాపెడా.. కరెంట్ కోతలతో నరకం చూస్తున్నారు మరి. పగలు, రాత్రి తేడా లేకుండా.. కోతలే కోతలు. రాత్రిళ్లు చీకట్లు, పగలంతా ఉక్కబోత. ఆసుపత్రుల్లో సెల్‌ఫోన్ వెలుగుల్లో ఆపరేషన్లు చేస్తున్నారంటే పరిస్థితి ఎంత దారుణమో. ఇక పవర్ హాలిడేతో.. పరిశ్రమలు సైతం లబోదిబోమంటున్నాయి. కరెంట్ లేక, కంపెనీలు నడవక, లోన్లు కట్టలేక, జీతాలు ఇవ్వలేక.. తాము నిండా మునిగిపోవడం ఖాయమని వాపోతున్నారు. ఇదంతా సరేగానీ.. ఏపీకి చుట్టు పక్కల ఉన్న ఏ రాష్ట్రంలోనూ లేని కరెంట్ కోతలు.. ఒక్క మన రాష్ట్రంలోనే ఎందుకొచ్చినట్టు? దక్షిణాది రాష్ట్రాలంతా ఫుల్‌గా పవర్ ఉంటుంటే.. ఆంధ్రలోనే ఎందుకీ పవర్ ప్రాబ్లమ్స్? లోపం ఎక్కడ? తప్పు ఎవరిది? ఈ కోతలకీ, నరకానికీ.. జగన్‌రెడ్డేనే కారణమా? అంటే అవుననే అంటున్నారు. చంద్రబాబు హయాంలో ఏపీలో ఫుల్‌గా కరెంట్ ఉండేది. జగనన్న పాలనలో అంధఃకారం అలుముకుంది. సడెన్‌గా విద్యుత్ డిమాండ్ ఏమైనా పెరిగిందా? అంటే లేదు. డిమాండ్‌కు తగినంత విద్యుత్ కొనకపోవడం ప్రభుత్వ వైఫల్యమే. తెలంగాణ, తమిళనాడు, కర్నాటక, కేరళలు ముందు చూపుతో ముందే ఒప్పందాలు చేసుకొని కరెంట్ లోటు లేకుండా చూసుకున్నాయి. ఇక, జగనన్న అయితే చంద్రబాబు కాలంలో చేసుకున్న ఒప్పందాలనే రద్దు చేసుకున్నారు. ఆయన కొత్తగా ఎలాంటి విద్యుత్



కొనుగోలు ఒప్పందాలు చేసుకోలేదు. ఇప్పుడు కొందామన్నా ఖజానాలో డబ్బులు లేవు. ఫలితం.. జనానికీ కోతల టార్చర్. తెలంగాణలో విద్యుత్ డిమాండు 250-260 మిలియన్ యూనిట్ల (ఎంయూ) మధ్య ఉన్నా, అవసరమైన విద్యుత్‌ను ఎక్స్ఛేంజీల నుంచి కొనుగోలు చేసి సమస్య లేకుండా సరఫరా చేస్తున్నారు. ఏపీలో విద్యుత్ ఉత్పత్తి మిగిలిన రాష్ట్రాల కంటే ఎక్కువగానే ఉన్నా.. కావల్సిన వనరులున్నా.. ముందస్తు ప్రణాళిక లేకుండా వ్యవహరించడమే ప్రస్తుత సమస్యకు కారణమైంది. దక్షిణ భారతంలో ప్రస్తుతం విద్యుత్ డిమాండు సుమారు 1,221 ఎంయూలు. మొత్తం లోటు 28.71 ఎంయూలు కాగా, అందులో 23.53 ఎంయూలు ఏపీదే కావడం దారుణం. తెలంగాణలో విద్యుత్ డిమాండు 265 ఎంయూలకు చేరింది. ఉత్పత్తి 111.58 ఎంయూలే. కేంద్ర విద్యుత్ సంస్థల నుంచి రోజుకు 50 ఎంయూల వరకు తీసుకుంటోంది. డిమాండు సర్దుబాటు కోసం రోజుకు 90 ఎంయూలను ఎక్స్ఛేంజీల నుంచి కొంటున్నారు. రూ.70-100 కోట్ల మధ్య విద్యుత్ కొనుగోలుకు ఖర్చుచేసి అంతరాయం లేకుండా విద్యుత్ అందిస్తున్నారు. ఏపీలో అలాంటి పరిస్థితి లేదు. ఇది పక్కా జగన్‌రెడ్డి ఫెయిల్యూరే అంటున్నారు. తమిళనాడులో విద్యుత్ డిమాండు అత్యంత ఎక్కువగా 365.35 ఎంయూల వరకు ఉంది. పీపీఏల ద్వారా 230 ఎంయూలు, అణువిద్యుత్ 46 ఎంయూలు తీసుకుని నిరంతరం సరఫరా చేస్తున్నాయి. కర్ణాటకలో డిమాండు 271.32 ఎంయూలకు చేరింది. ఉత్పత్తి 182.21 ఎంయూ మాత్రమే. 90 ఎంయూలు కొనేలా ముందే ప్రణాళిక రూపొందించుకుంది. ఆంధ్రప్రదేశ్‌లో డిమాండు 235 ఎంయూలు. థర్మల్ విద్యుత్ 89.83 ఎంయూలు (దక్షిణాది రాష్ట్రాల్లో ఏపీకే ఎక్కువ), జల విద్యుత్ 7.78 ఎంయూలు, ఇతర వనరుల నుంచి వచ్చే విద్యుత్ 3.61 ఎంయూలు, పునరుత్పాదక విద్యుత్ 27 ఎంయూలు వస్తోంది. అన్ని వనరుల నుంచి ప్రస్తుతం 130 ఎంయూలు, కేంద్ర విద్యుత్ సంస్థల నుంచి 40-50 ఎంయూలు అందుతున్నా.. మిగిలిన లోటును సమకూర్చుకోవటంలో ప్రభుత్వం, విద్యుత్ సంస్థలు విఫలమయ్యాయి. తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల్లో భారీగా విద్యుత్తును సేకరించి.. ప్రజలకు, పరిశ్రమలకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా ఇస్తున్నారు. ఏపీలో అధికారికంగానే కోతలు. జనాలకు, కంపెనీలకు కష్టాలు, నష్టాలు. ఇదీ జగనన్న పాలన. ఒక్క ఛాన్స్ ఇచ్చినందుకు అనుభవించాల్సిందేనా?

# విశాఖ విమానాశ్రయంలో అప్పన్న విగ్రహం

### ఆవిష్కరించిన స్వరూపానందేంద్ర

విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయంలో సింహచలం దేవస్థానం శ్రీ వరహాలక్ష్మీ నర్శింహస్వామి విగ్రహాన్ని ఏర్పాటు చేసింది. సోమవారం ఉదయం విశాఖ శ్రీ శారదా పీఠాధిపతి స్వామి స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి సింహాద్రి అప్పన్న విగ్రహన్ని ఆవిష్కరించారు. వేలాది మంది రాకపోకలు సాగించే ప్రయాణీకులు అప్పన్న స్వామిని దర్శించుకోవడానికి వెసులుబాటు కల్పించిన సింహాచలం దేవస్థానాన్ని స్వరూపానందేంద్ర స్వామి అభినందించారు. క్షేత్ర ప్రాశస్త్యం, చరిత్ర అందుబాటులో ఉంచడం వల్ల దేశ వ్యాప్తంగా అప్పన్న మహిమ విశ్వవ్యాప్తమవుతుందని అన్నారు. త్వరలో భువనేశ్వర్ రైల్వేస్టేషన్‌లో అప్పన్న విగ్రహం ఏర్పాటు చేయనున్నట్లు సింహాచలం ఈఓ సూర్యకళ స్వామిజీకి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎయిర్‌పోర్టు డైరెక్టర్ శ్రీనివాస్, ట్రస్టుబోర్డు సభ్యులు గంట్ల శ్రీనుబాబు, వారణాసి దినేష్ రాజు, దొడ్డి రమణ, సతీష్, పాత్రుడు, చందు,సువ్వాడ శ్రీదేవి, వంకాయల నిర్మల, రామలక్ష్మి, స్థానాచారులు టీవీ రాజ్‌గోపాల్, పురోహితులు ల సీతారామాచార్యులు, ఏఈవో రమణమూర్తి, విగ్రహశిల్పి రమణ, ఆలయ ఈఈ శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

### జార్ఖండ్‌లోని డియోఘర్‌లో రెండు కేబుల్ కార్లు ఢీ.. ముగ్గురు మృతి

రాంచీ ఏప్రిల్ 11 జార్ఖండ్‌లోని డియోఘర్‌లో రెండు కేబుల్ కార్లు ఢీకొన్నాయి. ఈ ఘటనలో ముగ్గురు మృతి చెందారు. అయితే ఆదివారం ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. సుమారు 16 గంటల పాటు ఆ కేబుల్ కార్లలో సుమారు 48 మంది చిక్కుకున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో పది మంది తీవ్రంగా గాయపడ్డారు. బాబా బైద్యనాథ్ ఆలయం సమీపంలో ఉన్న త్రికూట పర్వతాల వద్ద ఉన్న కేబుల్ కార్స్ తెగిపోయినట్లు భావిస్తున్నారు. మొత్తం 12 కేబుళ్లలో 50 మంది చిక్కుకున్నట్లు తెలిసింది. వారిని రక్షించేందుకు రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. సాంకేతిక కారణాల వల్ల రెండు కేబుల్ కార్స్ ఢీకొన్నాయి. కేబుల్ కార్ నుంచి దూకేందుకు ప్రయత్నించిన ఇద్దరు భార్యాభర్తలు తీవ్రంగా గాయపడ్డారు.

# విస్తరణతో... బయిట పడుతున్న అసంతృప్తులు

విజయవాడ, ఏప్రిల్ 11,ఉన్న కుంపట్లు సరిపోనట్టు.. కేబినెట్ పునర్వ్యవస్థీకరణతో జగన్‌రెడ్డి మరిన్ని కష్టాలు కోరి తెచ్చుకున్నారని అంటున్నారు. 24 మంది మంత్రులు రాజీనామాలు చేసి.. తామంతా హ్యాపీగానే చేశామని బయటకు చెబుతున్నా.. వారి మాడిపోయిన ముఖాలు చూస్తేనే తెలిసిపోతోంది వారెంత అసంతృప్తితో ఉన్నారో. మనసులో ఏ బాధ, ఏ భావం ఉన్నా, ఎవరికి వారు మరో మాట మాట్లాడకుండా.. రాజీనామా లేఖలు జగనన్నకు ఇచ్చేసి.. జేబుల్లో చేతులు పెట్టుకుని మౌనంగా అలా నడుచుకుంటూ వెళ్లి పోయారు. అంతర్గతంగా అలకలు, లుకలుకలతో తాజా మాజీలంతా జగనన్నపై రగిలిపోతున్నారని తెలుస్తోంది. మూడేళ్లుగా మంత్రిగా పదవి అనుభవిస్తే.. ఇప్పుడు సడెన్‌గా తీసేస్తే.. తమపై అసమర్థులమనే ముద్ర పడుతుందని.. ప్రజల ముందు తలెత్తుకునే పరిస్థితి ఉండదని మండిపడుతున్నారు. కొందరు సీనియర్లు అయితే నేరుగా జగన్ దగ్గరే తమ అసహనం వెల్లగక్కారని చెబుతున్నారు. కొడాలి నాని అయితే మూడు రోజుల ముందే అధినేతకు పరోక్షంగా పబ్లిక్‌గా వార్నింగ్ కూడా ఇచ్చేశారు. అందుకే, సీఎం జగన్ మళ్లీ పునరాలోచన చేస్తున్నారని.. ఓ 10 మందిని తిరిగి కేబినెట్ హోదా కల్పించారు... అది మరో కొత్త సమస్యకు దారి తీస్తోంది. బొత్సా, పెద్దిరెడ్డి, సురేశ్‌లాంటి వాళ్లకు మరోసారి ఛాన్స్ ఇస్తే.. వాళ్లు బెస్ట్, తామంతా వేస్ట్ అనే మెసేజ్ ప్రజల్లోకి వెళుతుందని, తాము నియోజకవర్గంలో చులకన అవుతామని వాపోతున్నారు తాజా మాజీలు. సామాజిక సమీకరణాల కారణంగా కొందరు మంత్రులను మళ్లీ కొనసాగించక తప్పదని ముఖ్యమంత్రి భావిస్తున్నారని తెలుస్తోంది. ప్రకాశం జిల్లా నుంచి సురేశ్‌కు మళ్లీ ఛాన్స్ ఇవ్వనున్నారనే ప్రచారం అదే జిల్లాకు చెందిన బాలినేని శ్రీనివాసరెడ్డికి ఆగ్రహం తెప్పించింది. సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి బుజ్జగించినా ఆయన అలక వీడలేదు. ఉంటే ఇద్దరం ఉండాలి.. లేదంటే ఇద్దరినీ తొలగించాల్సిందేనని పట్టుబడుతున్నారట బాలినేని. బాలినేనిని జగన్ పిలిపించుకుని మాట్లాడారని.. సురేశ్ కొనసాగి తీరుతారని సీఎం సూటిగా చెప్పినట్టు తెలిసింది.ఏపీ మంత్రి వర్గ కూర్పుపై సమీకరణాలు మారుతున్నాయి. సీనియర్లు అలకపాన్పు ఎక్కడం జగన్‌కు తలనొప్పిగా మారింది. అయితే ఏడాది క్రితం ప్రమాణస్వీకారం చేసిన వేణుగోపాల్ కృష్ణ, అప్పలరాజుపై స్పష్టత వచ్చింది. కొత్తగా కేబినెట్‌లోకి శ్రీకాకుళం నుంచి ధర్మాన ప్రసాదరావు, కృష్ణా జిల్లా నుంచి జోగి రమేష్, అనకాపల్లి నుంచి గుడివాడ అమర్‌నాథ్, చిలకలూరిపేట ఎమ్మెల్యే రజనీ, సర్వేపల్లి ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్ రెడ్డి, దెందులూరు ఎమ్మెల్యే కె.అబ్బయ్యచౌదరి (కమ్మ), కోనసీమ జిల్లాలో పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు(ఎస్సీ), ఎన్‌టీఆర్ జిల్లా నందిగామ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు(ఎస్సీ)లకు బెర్తు ఖాయం చేశారు. మైనారిటీ కోటాల్లో హఫీజ్‌ఖాన్, ముస్తఫాల్లో ఒకరికి చోటు కల్పించబోతున్నారు. అలాగే రెడ్డి, కాపు సామాజిక వర్గాలకు ఒక్కో పదవి కట్ కాబోతోంది. తగ్గించిన పదవులు బీసీ, ఎస్సీ, ఎస్టీలకు లభించే అవకాశమున్నట్లు సమాచారం.ఇక, మూడేళు ్లగా కళ్లల్లో వత్తులు వేసుకుని మంత్రి పదవి కోసం కళ్లు కాయలు కాసేలా ఎదురుచూస్తున్న ఆర్కే రోజా అండ్ కో పరిస్థితి ఏమిటి? అనే చర్చ పార్టీలో జరుగుతోంది. తొలి మంత్రి వర్గంలోనే పదవి ఆశించి భంగపడిన ధర్మాన, ఆనం, తమ్మినేని, అంబటి, కరుణాకర్‌రెడ్డి, చెవిరెడ్డి.. ఇలా చాలామందే తాజా విస్తరణలోనూ ఆశలు పెట్టుకున్నారు. ఇలా జిల్లాల వారీగా లిస్ట్ భారీగానే ఉంది. కొత్త కేబినెట్‌లో మంత్రి పదవి వస్తే ఓకే, లేదంటే..? ఆశావహులంతా అసంతృప్తితో, అసహనంతో, ఆగ్రహంతో రగిలిపోవడం ఖాయం. అది పార్టీలో సంక్షోభానికీ దారి తీయొచ్చు అంటున్నారు. తిరుగుబాటు ఛాన్సెస్ ఎక్కువగానే ఉన్నాయని అంచనా వేస్తున్నారు.గతంలో అయితే జగన్‌కు పార్టీ కేడర్ అంతా కట్టప్పలా కట్టుబడి ఉండేది. అప్పట్లో ఆయనే సుప్రీం. ఆయన చెప్పిందే శాసనం. ఇస్తే మంత్రి.. పీకేస్తే మాజీ. వైసీపీ బిగ్ బాస్ జగన్‌రెడ్డి. ఇదంతా గతం. ఆ రోజులు పోయాయి. ఇప్పుడలా తలొగ్గే పరిస్థితి లేదు. కరెంట్ కోతలు, విద్యుత్ ఛార్జీలు, పీఆర్సీతో ఉ ద్యోగులు, ఉద్యోగాలు లేక నిరుద్యోగులు.. ఇలా వివిధ వర్గాల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉండటంతో.. జగనన్నను నమ్ముకొని మరోసారి గెలిచే పరిస్థితి లేదనే గ్రహింపునకు వచ్చేశారు ఎమ్మెల్యేలు. అందుకే, స్వతంత్రంగా ఉనికి చాటుకునేందుకు సిద్ధం అవుతున్నారు. జగన్ చెప్పినట్టు పడుండేందుకు చాలామంది ఇష్టపడటం లేదు. ఇప్పటికే పలు జిల్లాల్లో, నియోజకవర్గాల్లో రెబెల్స్ సంఖ్య భారీగా పెరుగుతోంది. వైసీపీ ఎమ్మెల్యేలపై దిగువశ్రేణి నాయకులు తిరగబడుతుంటే.. ఇప్పుడు స్వయంగా ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులే అధినేతకు ఝలక్ ఇచ్చేందుకు సై అంటున్నారు. కాకపోతే సరైన సమయం కోసం మౌనంగా వేచి చూస్తున్నారంతే.

## ధరలు అదుపు చేయకపోతే శంకరగిరి మాన్యాలు తప్పవు

- సిపిఐ హెచ్చరిక

బద్వేలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను మరియు ధరల పెంపును నిరసిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా బద్వేలు పట్టణ సమితి ఆధ్వర్యంలో మెడలో కూరగాయల దండలు చేతిలో విసనకర్రలు లాంతర్లు పట్టుకొని మరియు ఆటోకు తాడుకట్టి లాగుతూ, గ్యాస్ సిలిండర్లకు పాడే గట్టి పురవీధుల గుండా ఊరేగించి అనంతరం అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కార్యవర్గ సభ్యులు వీర శేఖర్ మాట్లాడుతూ, కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వాలు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను మరిచి చట్టసభల్లో తన పూర్తి మెజారిటీ ఉందనే అహంకారంతో ఏకపక్ష నిరంకుశ పరిపాలన సాగిస్తున్నారని ఆయన విమర్శించారు. కరోనా కష్టకాలం నుండి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న పేద సామాన్య మధ్య తరగతి ప్రజలపై మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా పెట్రోలు, డీజిల్, గ్యాస్, వంటనూనె, నిత్యావసర వస్తువుల ధరలు, విద్యుత్ ఛార్జీల పేరుతో అదనపు భారాన్ని మోపడం దుర్మార్గమని ఆయన విమర్శించారు. రాజన్న రాజ్యం తెస్తానని, ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తామని ప్రగల్భాలు పలికి నేడు అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నేడు అదనపు చార్జీల పేరుతో విపరీతంగా విద్యుత్ చార్జీలు పెంచి అప్రకటిత కరెంటు కోతలు విధిస్తూ ప్రాణాలు సైతం పోతున్నా పట్టించుకోకుండా నియంతృత్వ రాక్షస పాలన కొనసాగిస్తున్నారని, ఇదేనా! మీరు చెప్పిన రాజన్న రాజ్యం? అని ప్రశ్నించారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పునరాలోచన చేసి తాము తీసుకున్న ప్రజా వ్యతిరేక విధానాలను విరమించకపోతే కేంద్రంలోని బీజేపీ రాష్ట్రంలోని వైసీపీ ప్రజలే తరిమికొట్టి శంకరగిరి మాన్యాలు పట్టిస్తారని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఏరియా కార్యదర్శి జకరయ్య పట్టణ కార్యదర్శి చంద్ర మోహన్ రాజు నాయకులు సంజీవ్, నరసింహ, శ్రీనివాసులు, పి.వి.రమణ, చెన్నయ్య, ఇమ్మానియేల్ ,నాగేష్, విజయమ్మ ,నాగ సుబ్బయ్య, సుబ్రహ్మణ్యం, సుబ్బారెడ్డి సుబ్బరాయుడు, రవీంద్ర, వెంకటేశ్వర్లు, నరసింహులు, లక్ష్మమ్మ మరియు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు

# పాత జిల్లాల్లోనే జెడ్పీలు

నెల్లూరు, ఏప్రిల్ 11, పరిపాలన వికేంద్రీకరణ పేరుతో జిల్లాల పునర్విభజనతో రాష్ట్రంలో కొత్త పాలన ప్రారంభమైనప్పటికీ, జిల్లా ప్రజా పరిషత్తుల్లో అందుకు భిన్నమైన పరిస్థితి ఉంది. 13 జిల్లాలను 26 జిల్లాలుగా మార్చినప్పటికీ 13 జిల్లా పరిషత్ పాలక మండళ్లనే కొనసాగించనున్నారు. పంచాయతీరాజ్ చట్టం ప్రకారం జెడ్‌పిల విభజనకు అవకాశం లేకుండా పోయింది. దీంతో పాత జిల్లాల్లోనే పరిపాలన కొనసాగుతోంది. ప్రస్తుత జెడ్‌పి పాలకవర్గాల పదవీకాలం పూర్తయ్యే వరకు ఇదే విధానం ఉంటుందని ప్రభుత్వం నోటిఫికేషన్‌నూ జారీ చేసింది. ఈ నేపథ్యంలో పాత, కొత్త జిల్లాల్లో అభివృద్ధి పనుల అమలు విషయంలో జెడ్‌పిలపై అధిక భారం పడనుంది. గ్రామాల్లో జిల్లా పరిషత్‌కు సంబంధించిన కార్యక్రమాలను ముఖ్య కార్యనిర్వహణాధికారులే (సిఇఒ) పర్యవేక్షించాల్సి ఉంది. జెడ్‌పిపరంగా కొత్తజిల్లాల్లో జరిగే అధికారిక కార్యక్రమాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలకు విధిగా హాజరుకావల్సిన పరిస్థితి నెలకొంది. చట్టం ప్రకారం మూడు నెలలకు ఒకసారి నిర్వహించే జెడ్‌పి సర్వసభ్య సమావేశాలు, స్టాండింగ్ కమిటీ సమావేశాల సమయంలో కొత్త జిల్లాల నుంచి అభివృద్ధి పనుల ప్రతిపాదనలను సేకరించే బాధ్యత పాత జిల్లాలదే. జెడ్‌పి స్కూల్స్, ఆస్తుల పరిరక్షణ, షాపింగ్ కాంప్లెక్స్‌ల నిర్వహణ, అద్దెల వసూలు వంటి పనులన్నీ గతంలో మాదిరిగానే కొనసాగనున్నాయి. ఈ నేపథ్యంలో జెడ్‌పిలో ప్రణాళికా విభాగంపై అదనపు భారం పడుతుందని అధజకారులు చెబుతున్నారు. ఇప్పటి వరకు జిల్లాలో అధికారులు, ప్రజా ప్రతినిధుల నుంచి ప్రతిపాదనలు తీసుకునే అధికారులు, పునర్విభజనతో రెండు నుంచి నాలుగు కొత్త జిల్లాల అధికారులతో మాట్లాడాల్సిన పరిస్థితి నెలకొంది. అదే సమయంలో ఆయా జిల్లాల అధికారులు, ప్రజా ప్రతినిధులకు సమావేశాల అజెండా పంపించడం తలకు మించిన భారంగా మారనుంది. సొంత జిల్లాతోపాటు విభజిత జిల్లాల అధికారులను సమన్వయం చేసుకుంటూ పాలన సాగించడం కాస్త ఇబ్బందిగా మారే అవకాశం లేకపోలేదనే వ్యాఖ్యలు వినిపిస్తున్నారు. గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనులకు నిధుల కేటాయింపు పెద్ద తలనొప్పిగా మారనుంది. ఒక్కో జిల్లా రెండు నుంచి నాలుగు జిల్లాలుగా మారాయి. ఈ నేపథ్యంలో విభజిత జిల్లాల్లో ప్రాంతాలకు నిధుల కేటాయింపులపై జిల్లాస్థాయి అధికారులతోపాటు ప్రజా ప్రతినిధుల నుంచి ఒత్తిళ్లు వస్తాయని జెడ్‌పి అధికారులే చెబుతున్నారు. ఉదాహరణకు తూర్పు గోదావరి జిల్లాలో ప్రాంతాలు పునర్విభజనతో నాలుగు జిల్లాల్లోకి వెళ్లాయి. రాజమహేంద్రవరం కేంద్రంగా తూర్పు గోదావరి, కాకినాడ, అమలాపురం కేంద్రంగా కోనసీమ జిల్లాలు ఆవిర్భవించగా, ఏజెన్సీ ప్రాంతమంతా పాడేరు కేంద్రంగా ఉన్న అల్లూరి సీతారామరాజు జిల్లాలోకి వెళ్లింది. అలాగే కృష్ణా జిల్లాలో మండలాలు కృష్ణాతోపాటు ఎన్‌టిఆర్, ఏలూరు జిల్లాల్లోకి, విశాఖ జిల్లా మండలాలు విశాఖతోపాటు అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లోకి వెళ్లాయి. తూర్పు గోదావరి జెడ్‌పి కాకినాడ కేంద్రంగా ఉంది. ఆ జిల్లా జెడ్‌పి సిఇఒ రాజమహేంద్రవరం, కోనసీమ, అల్లూరి సీతారామరాజు జిల్లాల కలెక్టర్లు, అధికారులతో చర్చించిన అనంతరమే సమావేశాల అజెండాను రూపొందించాల్సి ఉంది. పాత జెడ్‌పిలలో పాలనను కొనసాగించడం వల్ల సాంకేతిక సమస్యలను ఎదుర్కొనక తప్పదని జిల్లా పరిషత్ ప్రణాళిక విభాగం అధికారి ఒకరు తెలిపారు.జెడ్‌పి సమావేశాలకు విభజిత జిల్లాల కలెక్టర్ల హాజరు తప్పనిసరి. జెడ్‌పి సమావేశాలకు కలెక్టర్లు హాజరు కాకపోతే, సభ్యులు అడిగే ప్రశ్నలకు జిల్లాస్థాయి అధికారుల నుంచి పెద్దగా స్పందన ఉండదు. విభజిత జిల్లాల్లో ముఖ్యమైన శాఖల అధికారులు సమావేశాలకు హాజరైతే సరిపోతుందని జెడ్‌పి సీనియర్ సిఇఒ 'ప్రజాశక్తి'కి తెలిపారు. పాత జెడ్‌పిలుంటాయని నోటిఫికేషన్ వచ్చినా, విభజిత జిల్లాలతో సమన్వయంపై ఎలాంటి మార్గదర్శకాలూ రాలేదన్నారు. పాత జిల్లాల ప్రకారమే పరిపాలనను కొనసాగిస్తామని వివరించారు. సమావేశాల నిర్వహణ, అభివృద్ధి పనుల చేపట్టే విషయంలో కొత్త జిల్లాల కలెక్టర్లు, ముఖ్యమైన శాఖలతో సమన్వయం చేసుకోవాల్సి ఉంటుందన్నారు.

## జ్యోతిబా పూలే కు ఘన నివాళులు

విజయవాడ మహాత్మ జ్యోతి బా పూలే జయంతి సందర్భంగా విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద ఉన్న జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు. మున్సిపల్ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి. మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్. సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు. మంత్రిగా ప్రమాణం చేయబోతున్న పెడన ఎమ్మెల్యే జోగి రమేష్. బీసీ సంఘాల చైర్మన్లు అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జోగి రమేష్ మాట్లాడుతూ బీసీ వర్గానికి తమ ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని అభినవ జ్యోతిబాపూలే విధి విధానాలను ఆచరణ చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి. ఈ క్యాబినెట్ మంత్రి వర్గాన్ని చూస్తేనే బిసి వర్గాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. మంత్రి పదవులు రాని వారు నిరాశ పడాల్సిన అవసరం లేదని పార్టీ కోసం అందరూ కష్టపడి పనిచేయాల్సి ఉంటుందని, కావలసింది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడమే చిన్న చిన్న సమస్యలు వస్తుంటాయని, అధిగమించి అందరూ కష్టపడి పని చేయాల్సిన అవసరం ఉందని, మేము అందరం ఒకే కుటుంబం అన్నదమ్ములు అక్కచెల్లెళ్ళులాంటి వాళ్ళని ఎవరికీ విభేదాలు లేవని అన్నారు.

## తిరుపతి ప్రసూతి ఆసుపత్రిలో కరెంట్ కష్టాలు

తిరుపతి తిరుపతి మెటర్నిటీ ఆసుపత్రిలో విద్యుత్ నిలిచిపోయి పేషెంట్లు తీవ్ర అవస్థలు పడ్డారు. గంటల తరబడి విద్యుత్ రాకపోవడంతో పేషెంట్ల బంధువులు ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు. తిరుపతిలోని మెటర్నిటీ ఆసుపత్రిలో విద్యుత్ నిలిచిపోయింది. గంటల తరబడి విద్యుత్ కోతలతో పేషెంట్లు ఇబ్బంది పడుతున్నారు. ఎమర్జెన్సీ పేషెంట్లను పక్క వార్డ్ కి మారుస్తు న్నారు ఆస్పత్రి సిబ్బంది. విద్యుత్ లేకపోవడంతో పేషెంట్ల సహాయకులు ఆందోళన చెందుతున్నారు. ఆసుపత్రి లోపల ఏమి జరుగుతుందో తెలియక బయట పేషెంట్ల బందువులు ఆందోళ న చెందుతున్నారు. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో పేషెంట్ల ప్రాణాలు కాపాడాలంటూ వారి బంధువులు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేశారు. దీంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది.

## కారు దగ్ధం

విజయవాడ విజయవాడ- మచిలీపట్నం జాతీయ రహదారిపై సోమవారం ఉదయం కారు అగ్నికి ఆహుతైంది. విజయవాడ నుండి బంటుమిల్లి వెళు న్న క్రమంలో వుయ్యూరు బైపాస్ రోడ్డు వద్ద కార్ లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అందమైన కారు డ్రైవర్తో పాటు అందులో ప్రయాణిస్తున్న వ్యక్తులు కార్లు రహదారిపై నిలిపి పరుగులు తీశారు .ఏ ఒక్కరికి గాయాలు కాలేదు దీంతో జాతీయ రహదారిపై కొద్దిసేపు ట్రాఫిక్ అంతరాయం కలిగింది. స్థానికుల నుండి సమాచారం తెలుసుకున్న ఉయ్యూరు అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలు అదుపు చేశారు దీంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. రహదారిపై పయనిస్తున్న కారులో ఒక్కసారిగా మంటలు రావడానికి ప్రధాన కారణం ఏంటనేది తెలియాల్సి ఉంది.

## ఇంద్రకీలాద్రిలో తాజా మంత్రులు

విజయవాడ సోమవారం నాడు పదవీ స్వీకారం చేసిన మంత్రులు మంమంత్రులు ముత్యాల నాయుడు,కారు మూరి నాగేశ్వరరావు, ప్రభుత్వ ఛీఫ్ విప్ గండికోట శ్రీ కాంత్ రెడ్డి అంతకుముందు ఇంద్రకీలాద్రి పై దుర్గమ్మను దర్శించుకున్నారు. వారికి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. రి దర్శనానంతరం ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం అందించారు.మంత్రి ముత్యాల నాయుడు మాట్లాడుతూ క్యాబినెట్ లో స్థానం కల్పించిన సీఎం జగన్మోహన్ రెడ్డి కి రుణ పడి ఉ ంటాను. గత టీడీపీ హయాంలో పచ్చ చొక్కా వేసుకున్న వారికే సంక్షేమ ఫలాలు అందేవి. సీఎం జగన్మోహన్ రెడ్డి పాలనలో పేదలు అందరికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయి. జన్మభూమి కమిటీ ల పేరుతో దోచుకున్న చరిత్ర టీడీపీ ది. పేదల గడపలకు సంక్షేమన్ని చేర్చిన ఘనత జగన్మోహన్ రెడ్డి ది. 2024 ఎన్నికల్లో పార్టీని అధికారంలోకి వచ్చేలా కృషి చేస్తానని అన్నారు.మంత్రి కారుమూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ క్యాబినెట్ లో స్థానం కల్పించిన సీఎం కు రుణపడి ఉంటాను. మంత్రిగా ఏశాఖ ఇచ్చినా చిత్తశుద్ధి తో పనిచేస్తానని అన్నారు.

## మాజీ మంత్రుల డుమ్మా

అమరావతి సోమవారం నాడు జరిగిన ఏపీ మంత్రుల ప్రమాణస్వీకారానికి పలువురు మాజీ మంత్రులు డుమ్మా కొట్టారు. ఐదుగురు మాజీ మంత్రులు ఈ కార్యక్రమానికి గైర్హాజరైయారు. బాలినేని శ్రీనివాస్ రెడ్డి, సుచరిత, అనిల్ కుమార్ యాదవ్, ఆళ్ల నాని, శ్రీరంగనాథ్ రాజులు హజరుకాలేదు. కేబినెట్ కూర్పుపై బాలినేని, సుచరిత అసంతృప్తి వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. మిగిలిన మాజీ మంత్రులు ఇతర కారణాలతో హాజరులేదని సమాచారం.

## క్రికెట్ బెట్టింగ్ గ్యాంగ్ ను అరెస్ట్ చేసిన గూడూరు రూరల్ పోలీసులు

తిరుపతి గూడూరు మండలం చెన్నూరు కేంద్రంగా ఐపిఎల్ సీజన్ లో యథేచ్ఛగా బెట్టింగ్ కు పాల్పడుతున్న గ్యాంగ్ ను గూడూరు రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఇద్దరు నిర్వాహకులు ,ముగ్గురు బుకీలను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 5 లక్షల 92 వేలు నగదు, 5 సెల్ ఫోన్లు, ఒక టీవీ స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు గూడూరు రూరల్ పోలీస్ స్టేషన్ నందు ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో రూరల్ సీఐ శ్రీనివాసులు రెడ్డి వివరాలు వెల్లడించారు.. గూడూరు మండలం చెన్నూరు గ్రామానికి చెందిన మధిర.నవశేఖర్ అతని సోదరుడు మధిర.ఉమామహేశ్వరరావు ప్రధాన నిర్వాహకులు కాగా పముజుల.వెంకటసుదీర్, పోలిశెట్టి.వెంకటరమణయ్య, వేమనబోయిన అశోక్ లను బుకీల ద్వారా క్రికెట్ బెట్టింగ్ కు పాల్పడుతున్నారని తెలిపారు. చెన్నూరు గ్రామానికి చెందిన నిర్వాహకుడు మధిర.నవశేఖర్ గతంలో బెట్టింగ్ లకు పాల్పడటంతో రౌడీ షీట్ కూడా ఓపెన్ చేశామన్నారు. సులభంగా డబ్బులు సంపాదించాలని ఆశతో యువత బెట్టింగ్ లకు పాల్పడవద్దని సీఐ ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ సమావేశంలో గూడూరు రూరల్ ఎస్సై బ్రహ్మనాయుడు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## వైకాపా నేతల మూకుమ్మడి రాజీనామాలు

జగ్గయ్యపేట జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ్యుడు సామినేని ఉదయభాను కు నూతన మంత్రి వర్గంలో స్థానం కల్పించలేనందున నియోజకవర్గ పరిధిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ పదవులకు మూకుమ్మడిగా రాజీనామా చేసారు. ఈసందర్భంగా వైసీపీ నేతలు మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి జిల్లా వ్యాప్తంగా పార్టీ బలోపేతానికి కృషి చేసిన వ్యక్తి ఉదయభాను గారు అని, దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధనలో భాగస్వామ్యం అయి పనిచేసిన వ్యక్తి ఉ దయభాను, వైఎస్సార్ కుటుంబానికి విదేయుడు. ఆనాటి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆఫర్లు అని వదులుకొని పార్టీ లో చేరి పార్టీ కోసం పనిచేసిన వ్యక్తి కి మంత్రి వర్గంలో చోటు కల్పించలేకపోవడం తో మేము పార్టీ పదవులకు మూకుమ్మడిగా రాజీనామా చేస్తున్నామని అన్నారు.

# మహనీయుల ఆశయసాధనకు కృషి

జిల్లా కలెక్టర్ జి.రవి

జగిత్యాల మహనీయుల ఆశయసాధనకు మనమంతా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి రవి అన్నారు. సోమవారం మహాత్మ జ్యోతిరావు పూలే 196 వ జయంతి పురస్కరించుకొని స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో జ్యోతి ప్రజ్వలన చేసి, మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జ్యోతిభాపూలే 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలోని సతారా జిల్లాలో జన్మించాడని ,మహనీయుల ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని అన్నారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని, కుల వ్యవస్థ పూర్తిగా నిర్మూలించిన నాడే అభివృద్ధి సాధ్యమవుతుందని, కులం పేరుతో తరతరాలుగా అన్ని రకాలుగా అణచివేతలకు వివక్షతలకు గురయిన బడుగు, బలహీన వర్గాలలో ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడి, సాధికారత కోసం కృషి చేసిన మహనీయుడు జ్యోతిబాపూలేనని కలెక్టర్ తెలిపారు.శతాబ్దాలుగా అణచివేతకు గురైన కింది కులాల గురించి ఆలోచించిన మొదటి నాయకుడు జ్యోతిబా పూలే.సాంఘిక సమానత్వం, సామాజిక న్యాయం అంటూ ఆలోచించి ప్రబోధించి దళిత వర్గాలను, బలహీన వర్గాలను జాగృతం చేసిన క్రియాశీలి అని అన్నారు. మానవ హక్కుల కోసం పోరాటం నడిపిన విప్లవకారుడు జ్యోతిభాపూలే అని అన్నారు.మహాత్మ జ్యోతిబాపూలే అప్పటి సమయంలో సామాజిక అసమానతల పై పోరాటం చేశారని, ఆయనను ఆదర్శంగా తీసుకొని ప్రస్తుతం ఉన్న అసమానతలు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు.మహిళల విద్య కోసం మహాత్మ జ్యోతిబాపూలే ఎంతో కృషి చేశారని ప్రత్యేకంగా మహిళల కోసం మొదటి పాఠశాల ఆయన స్థాపించారని కలెక్టర్ తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ పాఠశాల లను ప్రతి నియోజకవర్గంలో బాలికలకు ఏర్పాటు చేసిందని తెలిపారు. విదేశీ విద్య అభ్యసించే విద్యార్థులకు మహాత్మ జ్యోతిబా పూలే ఓవర్సీస్ స్కాలర్షిప్ అందజేస్తుందని, గీత కార్మికులకు పెన్షన్లు, వివిధ బీసీ కుల వృత్తులను ప్రోత్సహించే విధంగా అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రశేఖర్ గౌడ్ మాట్లాడుతూ మహిళా విద్య పై ప్రత్యేక శ్రద్ధ వహించి చేసిన మొదటి నాయకుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని అన్నారు. మొదటగా తన సతీమణి సావిత్రి బాపూలే కు విద్య అందించి అనంతరం ఆమె సహకారంతో బాలికల కోసం ప్రత్యేకంగా దాదాపు 250 పాఠశాలలను స్థాపించిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని ఆయన కొనియాడారు. కుల వివక్ష దూరం చేసేందుకు ఆయన ఎంతగానో కృషి చేశారని, ప్రతి వర్గం వారికి ఆలయ ప్రవేశం కలిగే విధంగా ఆయన పని చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న టి.బి.సి.జే.ఏ.సి. రాష్ట్ర అధ్యక్షులు ,మరియు సీనియర్ సిటిజన్ నాయకులు హరి అశోక్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహాత్మ జ్యోతిబా పూలే తన గురువుగా స్వీకరించారని ఆయన పేర్కొన్నారు. మహిళా విద్య బాల్యవివాహాలు నిర్మూలన, వితంతు పునర్వివాహం, కుల నిర్మూలన దిశగా ఆయన కృషి చేశారని తెలిపారు. జిల్లాలోని కలెక్టరేట్ సమీపంలో మహాత్మ జ్యోతిబాపూలే కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి సహకరిస్తామని తెలిపిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి జగిత్యాల ఎమ్మెల్యేలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమ ంలోఅదనపు కలెక్టర్ బి.ఎస్. లత ,జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి సాయిబాబా , జిల్లా అధికారులు,బిసి సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీ నారాయణ, బి.సి.సంఘం జిల్లా అధ్యక్షులు గాజుల నాగరాజు,విద్యార్థి జేఏసి.జిల్లా అధ్యక్షులు జె రమేష్, బిసి మహిళా జిల్లా అధ్యక్షులు కె.శ్రీమంజరీ ఇతర నాయకులు అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## 19 జంటలకు ఉచిత వివాహాలు

మడకశిర శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర మండలం, నీలకంఠాపురం గ్రామంలో శ్రీరామనవమి ఉత్సవాల్లో బాగంగా శ్రీ సీతారాముల కళ్యాణం తో పాటు 19 జంటలకు ఉచిత సామూహిక వివాహాలు మాజి మంత్రి రఘువీరారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ప్రజలు పెద్దఎత్తున హాజరయ్యారు. 1982 వ సంవత్సరంలో రఘువీరా రెడ్డి పెదనాన్న స్వాతంత్ర్య సమరయోదుడు శ్రీరామిరెడ్డి నీలకంఠాపురం పరిసర గ్రామాల్లో నిరుపేద కుటుంబాల్లో వారిపిల్లలకు పెళ్ళిల్లు చేయలేని దుస్థితిలో ఉన్న పేదరైతు కుటుంబాలను చేర దీసి వారి పిల్లలకు పెళ్ళిల్లు చేస్తూ వచ్చారు. గత 39 సంవత్సరముల నుండి వస్తున్న అదే ఆనవాయితిని రఘువీరారెడ్డి కూడా ప్రతి శ్రీరామనవమి సందర్భంగా ఆచరిస్తున్నారు. ఈ సందర్భంగా వధూవరులకు నూతన వస్త్రాలు, మాంగల్యం వారి బందువులకు విందుబోజనాలు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కర్ణాటక పట్నాయకన పల్లి సంజావదూత స్వామి హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జ్యోతిబాపూలే 150 వ జయంతి వేడుకలు

మందమర్రి ఏప్రిల్ 11బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అణగారిన కులాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిబాపూలే 150 జయంతి వేడుకలను పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా సంఘం పట్టణ అధ్యక్షులు కొండిల్ల శ్రీనివాస్ మండల అధ్యక్షులు నేరెళ్ల వెంకటేష్ లు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సామాజిక అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేసి,అణగారిన వర్గాల దళితులు, స్త్రీలు, ఇతర బలహీన వర్గాల విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త,కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాటం చేసిన సామాజిక తత్వవేత్త మహాత్మా జ్యోతిరావు అని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు తడిగొప్పుల రవిరాజా.శ్రీనివాస్, తాజుద్దీన్,గంగిపెల్లి అంజీ, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలను కనేందుకు హైకోర్టు పెరోల్

జైపూర్, ఏప్రిల్ 11, (న్యూస్ పల్స్)దేశంలోని పలు రాష్ట్రాల హైకోర్టులు ఇస్తున్న తీర్పులు ఇటీవల సెన్సేషనల్‌గా నిలుస్తున్నాయి. కొన్ని తీర్పులు చిత్ర విచిత్రంగా ఉంటున్నాయి. సహజీవనం, పెళ్లిళ్లు తదితర అంశాలకు సంబంధించిన తీర్పులు సంచలనంగా మారాయి. భర్త నుంచి విడాకులు కోరుకున్న భార్య.. సదరు భర్తకు భరణం చెల్లించాలంటూ ఇటీవల ఒక హైకోర్టు తీర్పు ఇస్తే.. అదే సమయంలో మరో హైకోర్టు భార్య.. భర్తకు ఎప్పటికీ సొంతం కాదని.. పెళ్లి చేసుకున్నంత మాత్రాన ఎలాంటి హక్కులూ పొందలేరంటూ తేల్చి చెప్పింది. అయితే న్యాయవ్యవస్థలో భార్య భర్తలకు సంబంధించిన తీర్పులు ప్రస్తుతం ఆసక్తికరంగా మారాయి. అయితే వాటిని తప్పు పట్టాల్సిన అవసరం లేదు. తాజాగా.. రాజస్థాన్ హైకోర్టు సంచలన తీర్పును వెలువరించింది. భార్యతో కలిసి బిడ్డను కనేందుకు జీవితఖైదు అనుభవిస్తున్న భర్తకు 15 రోజుల పెరోల్ మంజూరు చేస్తూ రాజస్థాన్ హైకోర్టు.. సంచలన ఉత్తర్వులిచ్చింది. రాజస్థాన్‌కు చెందిన నంద్ లాల్ అనే వ్యక్తి ఓ కేసులో జీవితఖైదు శిక్ష అనుభవిస్తున్నాడు. ఈ క్రమంలో తనకు 15 రోజుల పాటు పెరోల్ మంజూరు చేయాలని అజ్మీర్ జిల్లా కమిటీకి దరఖాస్తు చేసుకున్నాడు. జిల్లా కమిటీ లాల్‌కు పెరోల్ ఇవ్వలేదు.దీంతో ఆయన భార్య హైకోర్టుకు వెళ్లింది.

## (మొదటి పేజీ తరువాయి....)

# కొలువు దీరిన కొత్త కేబినెట్

బలమైన నాయకుడిగా ఎదిగారు ప్రభుత్వ హామీల అమలు కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే కొట్టు సత్యనారాయణ. 1994 నుంచి సుమారు మూడు దశాబ్దాల పాటు రాజకీయాల్లో ఉన్న ఆయన పలు సమస్యలపై పోరాడారు.

నూతన మంత్రిగా కారుమూరి నాగేశ్వరరావు ప్రమాణ స్వీకారం

తణుకు నియోజకవర్గం ఎమ్మెల్యే కారుమూరి నాగేశ్వరరావు ఏపీ కేబినెట్‌లో నూతన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. 2009లో ఎమ్మెల్యేగా తొలిసారి గెలుపొందారు. 2006 నుంచి 2009 వరకు పశ్చిమగోదావరి జిల్లాపరిషత్ చైర్మన్‌గా పనిచేశారు. జూఖీ సారథ్యంలో 2009లో తణుకు ఎమ్మెల్యేగా పోటీచేసి గెలుపొందారు. తర్వాత కాలంలో జూఖీ పార్టీలో చేరి 2014లో దెందులూరు నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓటమిపాలయ్యారు. మరలా 2019 ఎన్నికల్లో తణుకు నుంచి బరిలో నిలిచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2007లో అమెరికన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ న్యూ అలుమ్‌నీ అసోసియేషన్ వెస్ట్ బ్రుక్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందారు. వైఎస్సార్ విద్యుత్ ఎంప్లాయీస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడిగా సేవలందిస్తున్నారు. తణుకు ఎమ్మెల్యే కారుమూరి వెంకట నాగేశ్వరరావు సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చారు. విద్యార్థి దశ నుంచి నాయకత్వ లక్షణాలు కలిగిన ఆయన వ్యాపార రంగం నుంచి రాజకీయాల్లోకి ప్రవేశించారు. దివంగత సీఎం వైఎస్సార్‌కు అత్యంత సన్నిహితంగా వ్యవహరిస్తూ కాంగ్రెస్ పార్టీలో 20 ఏళ్లపాటు సేవలందించారు.

మంత్రిగా జోగి రమేష్ ప్రమాణ స్వీకారం..

పెడన నియోజకవర్గం ఎమ్మెల్యే జోగి రమేష్ ఏపీ కేబినెట్‌లో నూతన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈయన కృష్ణా జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, రైల్వే బోర్డు సభ్యుడిగా పనిచేశారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా పనిచేశారు.

నూతన మంత్రిగా జగన్‌కు వీర విధేయుడు గుడివాడ అమరనాథ్..

అనకాపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గుడివాడ అమరనాథ్ ఏపీ కేబినెట్‌లో నూతన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. 2014-2019 మధ్య జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడిగా పనిచేశారు.గుడివాడ అమర్నాథ్, వైసీపీలో ఫైర్ బ్రాండ్ లీడర్. జగన్‌కు వీర విధేయుడు. విధేయత కోటాలో అమర్నాథ్‌ను) తాజాగా మంత్రి పదవి వరించింది. ఏపీ రాజకీయాల్లో, ముఖ్యంగా విశాఖ జిల్లాలో వైసీపీ ఫైర్ బ్రాండ్ లీడర్ గుడివాడ అమర్నాథ్. విశాఖ జిల్లా నుంచి సీఎం జగన్‌కు అత్యంత సన్నిహితుడిగా అమర్నాథ్‌కు పేరుంది. తాజాగా అయన్ను మంత్రి పదవి వరించింద. 22 జనవరి 1985లో విశాఖపట్నం జిల్లా, అనకాపల్లిలో గుడివాడ గురునాథరావు, నాగమణి దంపతులకు జన్మించారు. ఆయన తండ్రి గుడివాడ గురునాథ రావు ఎంపీగా, ఎమ్మెల్యేగా పని చేశారు. అమర్‌నాథ్ బి.టెక్ వరకు చదువుకున్నారు. గుడివాడ అమర్‌నాథ్ కాంగ్రెస్ పార్టీ ద్వారా తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. ఆయన 2006లో తన 21వ ఏటలోనే గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్‌లో కార్పొరేటర్‌గా గెలిచారు.అంతేకాదు అమర్‌నాథ్ అతి పిన్న వయస్సులో విశాఖపట్నం జిల్లా ప్రణాళిక సంఘం సభ్యుడిగా పని చేశారు గుడివాడ అమర్నాథ్. 2011లో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. అప్పటినుంచి పార్టీల పలు కీలక బాధ్యతలు చేపట్టారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి నియోజకవర్గం ఇంచార్జ్‌గా పనిచేశారు.

గుడివాడ అమర్‌నాథ్ 2019లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో, అనకాపల్లి శాసనసభ నియోజకవర్గం నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి, తన సమీప ప్రత్యర్థి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గోవింద సత్యనారాయణపై 8వేల 169 ఓట్ల మెజారిటీతో గెలిచి తొలిసారి అసెంబ్లీలోకి అడుగు పెట్టాడు.తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచినా, 2019లోనే మంత్రి పదవి వస్తుందని అంతా అనుకున్నారు. కానీ, కొన్ని సమీకరణాలతో, అమర్నాథ్‌కు అవకాశం రాలేదు. తాజా మంత్రివర్గంలో గుడివాడ అమర్నాథ్‌కు అవకాశం ఇచ్చారు ముఖ్యమంత్రి జగన్. కాపు సామాజిక వర్గం, జగన్‌కు విధేయుడు కావడంతో అమర్నాథ్‌కు అవకాశం వచ్చిందని చెప్పవచ్చు.

మంత్రిగా ధర్మాన ప్రసాదరావు ప్రమాణ స్వీకారం

శ్రీకాకుళం నియోజకవర్గ ఎమ్మెల్యే ధర్మాన ప్రసాదరావు ఆంధ్రప్రదేశ్ నూతన మంత్రివర్గంలో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. 1980లో రాజకీయ ప్రవేశం చేశారు. వైఎస్సార్ కేబినెట్ రెవెన్యూ మంత్రిగా చేశారు. 2010-13 వరకు ఆర్ అండ్ బి మంత్రిగా పనిచేశారు. 5 సార్లు ఎమ్మెల్యే, 3సార్లు మంత్రిగా పనిచేశారు.ఐదుసార్లు ఎమ్మెల్యే, గత ప్రభుత్వాల మంత్రివర్గంలో కీలక పదవులు నిర్వహించారు. ఉత్తరాంధ్ర అగ్రశ్రేణి రాజకీయనాయకుల్లో ఒకరుగా గుర్తింపు పొందిన ధర్మాన ప్రసాదరావు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మంత్రివర్గంలో చోటు దక్కింది. సుదీర్ఘ అనుభవానికి సరైన సమయంలో గుర్తింపునిస్తూ వైఎస్ జగన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. మంత్రి పదవి ధర్మానకు కొత్త కాకపోయినప్పటికీ వైఎస్సార్ తనయుడి కేబినెట్‌లో పనిచేయాలన్న కోరిక నెరవేరిందని ఆయన ప్రకటన చేశారు.ధర్మాన ప్రసాదరావుకు రాజకీయ నాయకుల్లో చాలా ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. ఆయన లోతైన విషయ పరిజ్ఞానం, విషయాన్ని సుస్పష్టంగా చెప్పగల నేర్పు, ఇరిగేషన్ అంశాలపై విశేషమైన అవగాహన, రాజకీయాల్లో ఎత్తుకుపై ఎత్తు వేయగల చతురత ఆయన సొంతం. ప్రజా సమస్యలను క్షుణ్ణంగా వివరించడమే కాకుండా వారి ఆవేదనను కళ్లకు కట్టినట్టు ప్రసంగించే నేర్పరి కావడంతో .. స్థానికంగా ఎందరో అభిమానులు ఉన్నారు.

మంత్రిగా దాడిశెట్టి రాజా ప్రమాణ స్వీకారం

తుని నియోజకవర్గం ఎమ్మెల్యే దాడిశెట్టి రామలింగేశ్వరరావు మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఏపీ అసెంబ్లీలో ప్రభుత్వ విప్‌గా సేవలు అందించారు. గతంలో రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు.ప్రజారాజ్యం పార్టీ జనరల్ సెక్రటరీ నుంచి నేడు మంత్రిగా..2008లో ప్రజారాజ్యం పార్టీ జనరల్ సెక్రటరీగా పనిచేశారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు 2010లో వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీ తుని నియోజకవర్గం కో ఆర్డినేటర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. 2014, 2019 ఎన్నికల్లో తుని నియోజకవర్గం నుంచి వైఎస్సార్‌సీపీ తరఫున శాసనసభ్యుడిగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం ప్రభుత్వ విప్‌గా పనిచేస్తున్నారు. మంత్రివర్గ పునర్‌వ్యవస్థీకరణలో అవకాశం దక్కించుకున్నారు.

మంత్రిగా చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ..

కేబినెట్ పునర్వవస్థీకరణలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు అగ్రాసనం వేశారు. ఇందులో భాగంగా ఇదే జిల్లాకు చెందిన రామచంద్రాపురం నియోజకవర్గం ఎమ్మెల్యే చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రస్తుత సీఎం జగన్ కేబినెట్‌లో బీసీ వెల్ఫేర్ మంత్రిగా ఉన్నారు. 2001 నుంచి 2006 వరకు రాజోలు జెడ్పీటీసీ సభ్యుడిగా ఉన్నారు.కేబినెట్ కూర్పులో పార్టీ అజెండా ప్రకారం ఎస్సీ, బీసీ వర్గాలకు మూడొంతులు ప్రాతినిధ్యం కల్పిస్తూనే సామాజిక సమతూకాన్ని కూడా పాటించారు. తొలి కేబినెట్‌లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుంచి ముగ్గురు మంత్రులు ప్రాతినిధ్యం వహించగా జిల్లాల పునర్విభజన తరువాత ఏర్పడుతున్న కేబినెట్‌లో ప్రాతినిధ్యం నాలుగుకు పెరిగింది. పార్టీపై నిబద్ధత, పనితీరు, సీనియారిటీ, నాయకత్వ పటిమ, సమర్థతలే కొలమానంగా మంత్రుల ఎంపిక జరిగింది.

నూతన మంత్రిగా బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రమాణ స్వీకారం..

డోన్ ఎమ్మెల్యే బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్ నూతన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. 2014, 2019లో డోన్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2019 నుంచి ఆర్థిక శాఖ బాధ్యతలను నిర్వహించారు.

మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన బూడి ముత్యాలనాయుడు

మాడుగుల నియోజకవర్గం నుంచి రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన బూడి ముత్యాలనాయుడు జగన్ మంత్రివర్గంలో మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. ఈయనకు బలమైన బీసీ నాయకుడిగా పేరుంది.సర్పంచ్‌గా పనిచేసిన తన తండ్రి బాటలోనే బూడి ముత్యాలనాయుడు వార్డు మెంబరు నుంచి ఉప సర్పంచ్, సర్పంచ్, ఎంపీటీసీ, ఎంపీపీ, జెడ్పీటీసీ పదవులు చేపట్టి 2014లో మాడుగుల శాసనసభ్యుడిగా ఎన్నికయ్యారు. అసెంబ్లీలో డిప్యూటీ ఫ్లోర్‌లీడర్‌గా, శాసనసభా పక్ష ఉపనేతగా వ్యవహరించారు. జగన్‌తోనే ఊపిరి ఉన్నంతవరకు ఉంటానని బహిరంగంగా ప్రకటించారు. నమ్మకానికి మారుపేరుగా నిలిచారు. ఆ నమ్మకం 2019 ఎన్నికలో ఎమ్మెల్యేగా భారీ విజయా న్ని తీసుకొచ్చింది. అనంతరం ప్రభుత్వ విప్‌గా మూడేళ్లు వ్యవహరించారు. ఇప్పుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కొత్త కేబినేట్‌లో మంత్రిగా అవకాశం కల్పించారు.

ఆదిమూలపు సురేష్ ప్రమాణ స్వీకారం..

జగన్ 2.0లో కొత్త మంత్రిగా ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే ఆదిమూలపు సురేష్ ప్రమాణ స్వీకారం చేశారు. 2009 నుంచి వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2019 నుంచి విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.మంత్రిగా అంజాద్ బాషా ప్రమాణ స్వీకారం చేశారు.

అందరి కంటే ముందుగా మంత్రిగా అంబటి రాంబాబుమంత్రులు ప్రమాణస్వీకార కార్యక్రమం మొదలైంది. ముందుగా సత్తెనపల్లి ఎమ్మెల్యే అంబటి రాంబాబు మంత్రిగా ప్రమాణం చేశారు.మంత్రిగా ప్రమాణం చెయ్యడానికి ముందు రోజా విజయవాడ దుర్గమ్మ దర్శనానికి వెళ్లారు. కుటుంబ సమేతంగా వెళ్లిన ఆమెతో పాటు అనుచరులు, అభిమానులు కూడా వచ్చారు. ఇక్కడే ఓ ఆసక్తికర సన్నివేశం జరిగింది. రోజాకు స్వాగతం పలికేందుకు ఆలయ ఈవో భ్రమరాంబ ఎదురెళ్లారు

---

## ఎమ్మెల్యే సహకారంతో గ్రామాలలో వైయస్సార్ జలకళ బోర్లు

తుగ్గలి ( విభారె) పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి సహకారంతో తుగ్గలి మండలం పరిధిలోని పెండేకల్ మరియు రాతన గ్రామాలలో వైయస్సార్ జలకళ బోర్లు కొనసాగుతుందని వారు తెలియజేశారు. పెండేకల్ గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారం కొరకు కాసిం స్వామి దర్గా దగ్గర జలకళ బోరుకు మారెళ్ళ సింగిల్ విండో ప్రెసిడెంట్ గోపాల్ రెడ్డి, వైసిపి నాయకులు బసి రెడ్డి లు పూజలు నిర్వహించారు. అదేవిధంగా మండల పరిధిలోని రాతన గ్రామంలోని నారాయణ రెడ్డి కాలనీ యందు వైఎస్ఆర్సిపి నాయకులు మోహన్ రెడ్డి,ఉమా మహేశ్వర్ రెడ్డి మరియు ఎర్రిస్వామి లు పూజలు నిర్వహించి జలకళ బోరును ప్రారంభించారు.ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత వైఎస్ఆర్ జలకళ బోర్లు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని వారు తెలియజేశారు. పత్తికొండ నియోజకవర్గ ప్రజలు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కు మరియు ఎమ్మెల్యే శ్రీదేవి కు రుణపడి ఉంటారని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో ఘనంగా శ్రీరామనవమి 46 వ వార్షికోత్సవ వేడుకలు

-ఉభయ దాతలు ఆధ్వర్యంలో శేషవాహన సేవలు

-అన్నదానం

నెల్లూరు ( విభారె) పొదలకూరు రోడ్డు, ప్రగతి నగర్, 7వ వీధి లో ఉన్న శ్రీశ్రీ కోదండరామస్వామి ఆలయంలో శ్రీరామనవమి 46 వార్షికోత్సవ మహోత్సవ వేడుకలు శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా ఆదివారం నుండి ప్రారంభించారు. అందులో భాగంగానే 10వ తేదీ ఆదివారం నుండి 19వతేదీ బుధవారం వరకు శ్రీరామనవమి వేడుకలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. నిర్వహించేందుకు సిద్ధమైంది. ఈ సందర్భంగా శ్రీరామ నవమి పర్వదిన ఉత్సవం సందర్భంగా అంకురార్పణ- అన్నదాన కార్యక్రమాలు ఆదివారం నిర్వహించారు. ఇందులో భాగంగానే సోమవారం ఉభయ దాతలు లక్కాకుల రామయ్య-సుజాతమ్మ , లక్కాకుల వెంకట సాయి రాజ్ కుమార్ -అనిత, న్యూ సురేష్ మెడికల్స్ నిర్వాహకులు ఉమ్మడిశెట్టి సురేష్ - వెంకటలక్ష్మి, ముప్పల నరసింహారావు- సుజన కుమారి, స్వర్గీయ పులపర్తి శ్రీనివాసులు- రాధ తదితర ఉభయ దాతల ఆధ్వర్యంలో శేష వాహన సేవలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాకర్ల శ్రీనివాసులు విజయకుమారి పుణ్య దంపతుల కుమారుడు కాకర్ల వెంకట సురేష్ యాదవ్ జన్మదినోత్సవం సందర్భంగా శ్రీ కోదండరామ స్వామి దేవస్థాన ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కే.సుబ్బారావు, ఉపాధ్యక్షులు ఎన్. శివ శంకర్, కార్యదర్శి ఎం. శ్రీనివాసులు, సంయుక్త కార్యదర్శి కె. వెంకటేశ్వర్లు నాయుడు, కోశాధికారి టి. మునీంద్ర, ఉప కోశాధికారి పి.చిరంజీవి, వర్కింగ్ ప్రెసిడెంట్ టి .ఎం కిషోర్ మరియు ఆలయ సభ్యులు ఆర్. నరసింహులు, టి. ఎమ్. శేఖర్, ఎస్ చంద్ర, ఎల్. ప్రసాద్, కె. సురేష్,ఎన్. లోకేష్, వై. భాగ్యమ్మ,ఎన్. సంధ్య తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన కాకాని గోవర్ధన్ రెడ్డి

నెల్లూరు( విభారె) నెల్లూరు జిల్లా వైకాపా అధ్యక్షులు, సర్వేపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు కాకాని గోవర్ధన్ రెడ్డి సోమవారం అమరావతిలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమం అమరావతిలోని సచివాలయ కార్యాలయ ప్రాంగణంలో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన రాష్ట్ర మంత్రి పదవి బాధ్యతలు నెరవేరుస్తూ రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. రాష్ట్ర మంత్రి పదవి అంటే కిరీటం కాదన్నారు. మంత్రి పదవి అంటేనే కత్తి మీద సాము లాంటిది అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో ,సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలు ఆకాంక్షలతో వచ్చిన రాష్ట్రమంత్రి పదవీ బాధ్యతలను ఏ విధంగా కూడా నిర్లక్ష్యం చేయనని అన్నారు.

---

## కర్నూలులో ఘనంగా మహాత్మ జ్యోతిబా పూలే 196 జయంతి వేడుకలు



నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్, కర్నూలు ఎంపీ, పాణ్యం ఎమ్మెల్యే, నగర మేయర్, జిల్లా ఎస్పీలు.

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, సమాజ సేవకు తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిబా పూలే :- జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు

సమసమాజ నిర్మాణానికి పాటుపడిన మహనీయుడు :- కర్నూలు ఎంపీ డాక్టర్ సంజీవ్ కుమార్

అందరికీ ఆదర్శప్రాయుడు మహాత్మా జ్యోతిబా పూలే :- పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహనీయులు మహాత్మ జ్యోతిరావు పూలే

కర్నూలు నగర మేయర్ బి.వై.రామయ్య

కర్నూలు( విభారె) , ఏప్రిల్ 11 :-బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, సమాజ సేవకు తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిబా పూలే అని కర్నూలు జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు అన్నారు.సోమవారం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కర్నూలు నగరంలోని బిర్లా గేట్ వద్ద మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు, కర్నూలు ఎంపీ డాక్టర్ సంజీవ్ కుమార్, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, కర్నూలు నగర మేయర్ బి.వై.రామయ్య, జిల్లా ఎస్పీ సిహెచ్ సుధీర్ కుమార్ రెడ్డి, కర్నూలు ఆర్ డిఓ హరిప్రసాద్, జిల్లా అధికారులు, బిసి సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, తదితరులు పూలమాలవేసి పుష్పాంజలి ఘటించి నివాళు లర్పించారు.అంతకుముందు శరీన్ నగర్ లో బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిబా పూలే జయంతి మహోత్సవం పురస్కరించుకొని మహాత్మ జ్యోతిబా పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు డిస్ట్రిక్ట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ వెంకట లక్ష్మమ్మ, బీసీ ప్రజాసంఘాల నాయకులు, పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే అన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే మహానుభావులు అందరికీ ఆదర్శప్రాయం అని, ప్రభుత్వ ఆధ్వర్యంలో మహానుభావులు జ్యోతిబాపూలేను స్మరించుకుంటూన్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాల మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టిందన్నారు. స్టడీ సర్కిల్ సంబంధించి ఏర్పాటు చేయాలని కొంతమంది తమ దృష్టికి తీసుకువచ్చారని తక్షణమే ప్రభుత్వానికి నివేదిక ఇస్తామన్నారు. గ్రూప్ 1, గ్రూప్ 2, సివిల్ సర్వీసెస్ ప్రిపేర్ అయ్యే విద్యార్థులకు ఏమి చేయాలి, ఎలా చేయాలో ఆలోచించి, ఇక్కడ కంటే రాష్ట్రంలో మంచి స్టడీ సర్కిల్ ఎక్కడ ఉంటే అక్కడ చేర్పించి స్పెషల్ కోచింగ్ ఇవ్వడంలో ఎటువంటి లోటు లేకుండా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఆయన ఆశయసాధనలో భాగంగా ప్రభుత్వం అనేక పథకాల ద్వారా వెనుకబడిన తరగతుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తోందన్నారు. ఈ క్రమంలోనే జగనన్న విద్యాదీవెన, జగనన్న వసతి దీవెన తదితర పథకాలతో ఆయా వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తోందన్నారు. బిర్లా గేట్ సమీపంలో ఇప్పుడున్న జ్యోతిబా పూలే విగ్రహం సంబంధించి అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామన్నారు. జ్యోతిబా పూలే, సావిత్రీబాయి పూలే విగ్రహాలను నెలకొల్పేందుకు ఎక్కడైనా ఆస్కారం ఉంటే, రూల్ ప్రకారం అలాంటి ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం చేయాల్సిన పనిని చేస్తుందని, చేస్తూనే ఉంటుందని, మన వైపు నుంచి మనం చేయాల్సిన పనిని మనం నిర్వర్తించాలన్నారు.సమసమాజ నిర్మాణానికి పాటుపడిన మహనీయుడు :- కర్నూలు ఎంపీ డాక్టర్ సంజీవ్ కుమార్ :-సమసమాజ నిర్మాణానికి పాటుపడిన మహనీయుడు మహాత్మ జ్యోతిబాపూలే అని కర్నూలు ఎంపీ డాక్టర్ సంజీవ్ కుమార్ అన్నారు. పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి జ్యోతిబా పూలే అహర్నిశలు కృషి చేశారన్నారు. మహిళా విద్యకు ప్రాధాన్య మిస్తూ వారి కోసం ప్రత్యేకంగా పాఠశాలలు ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. అంటరానితనం, కుల వివక్ష విభేదించి తన జీవితాన్ని వెనుకబడిన వర్గాల అభివృద్ధికి అంకితం చేశారన్నారు. ఆయన చూపిన బాటలో అందరూ నడవాల్సిన అవసరం ఉందన్నారు. కుల, మత, వర్గ, వర్ణంతో సంబంధం లేకుండా అందరూ సమానమేనని చాటిచెప్పారన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పుణ్యాన రిజర్వేషన్ లు వచ్చాయన్నారు. బీసీలు అక్కడక్కడ మంచి స్థాయికి ఎదుగుతారని, సమాజంలో ప్రతి ఒక్కరు ప్రతిభను చాటుతున్నారన్నారు. బీసీల అంటే బ్యాక్వర్డ్ క్లాస్ కాదు... బహుత్తమ క్లాస్ గా చేయాలని పార్లమెంటులో పోరాడుతానన్నారు. బీసీలోనే చాలా కులాలు ఉన్నాయిని, ఈ మధ్యలోనే పార్లమెంటులో అవకాశం వస్తే బడుగు, బలహీనవర్గాల చాలా తక్కువ స్థాయిలో ఉండి బాధ పడుతున్న బుడగజంగాలు, పూసల కమ్యూనిటీ, మాదాసి కురువ, బోయల గురించి ప్రస్తావించానని ఆయన అన్నారు. బోయ కులస్తులు వాల్మీకి వారసులని, వాళ్లు చాలా దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్నారని పార్లమెంటులో ప్రస్తావించనన్నారు. ఏజెన్సీ ఏరియాలో బోయలను ఎస్టీలుగా గుర్తించారు. కానీ మైదాన ఏరియాలో బోయలను బీసీలుగా గుర్తించారు. ఇది కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఒక రెగ్యులరైజేషన్ పాస్ చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగిందన్నారు. ఇంత వరకు చట్టం తీసుకు రాలేదని, ఈ విషయం పై పోరాటం చేస్తున్నామన్నారు. పూసల కమ్యూనిటీని ఎస్టీ జాబితాలోకి, బుడగ జంగాలను ఎస్సీ జాబితాలో చేర్చాలని ప్రస్తావించడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రంలో పేద, బడుగు, బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి మన అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. కర్నూలు జిల్లాలో కర్నూలు ఎంపీ, నగర మేయర్ లను బీసీలకు అవకాశం కల్పించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రిదే అన్నారు.మంత్రుల క్యాబినెట్ లో 70 శాతం అణగారిన వర్గాలకు ఇచ్చారన్నారు. 53 కార్పొరేషన్లు బీసీలకే ఇచ్చారన్నారు. లక్షా నలభై వేల కోట్ల రూపాయలు 80% బడుగు, బలహీన వర్గాలకు పారదర్శకంగా అందేలా నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు జమ చేశారు. రాజీవ్ గాంధీ హయాంలో ఒక రూపాయికి కేవలం 25 పైసలు మాత్రమే ప్రజలకు అందేవని, ఇప్పుడు మన ప్రభుత్వంలో ఎటువంటి అవినీతికి తావు లేకుండా నేరుగా బ్యాంకు ఖాతాల్లోకి జమ చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రికి ఎల్లవేళలా అండగా ఉండి సహకరించాలని వారు కోరారు. జ్యోతిబా పూలేకు ఏ దృక్పథం కలదో అదే దృక్పథం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి కలదన్నారు. బీసీల అందరూ కూడా తమ పిల్లలను బాగా చదివించికొని ఐకమత్యంగా పై పయనించాలన్నారు. ప్రతి గ్రామంలోని బీసీల హక్కులను, బాధలు గురించి చర్చించి వారి సమస్యల పరిష్కారం కోసం సంఘటితంగా కృషి చేయాలన్నారు. 5 కోట్ల ఎంపీ ల్యాడ్స్ నిధులతో బీసీ సంక్షేమ భవన్ పూర్తి కొరకు కృషి చేస్తానని అని హామీ ఇచ్చారు. మున్సిపాలిటీలలో ఎన్నో పార్కులు ఉన్నాయని, ఏదో ఒక పార్కులో జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే విగ్రహం ఏర్పాటుకు కృషి చేయాలని, అలాగే ఏదో ఒక పార్కుకు జ్యోతిబా పూలే పేరును నామకరణం చేయాలని జిల్లా కలెక్టర్ ను కర్నూలు ఎంపీ కోరారు. తాను ఆనందజ్యోతి ట్రస్ట్ నెలకొల్పి సేవా కార్యక్రమాలు చేస్తున్నానని, కర్నూలు పార్లమెంట్ పరిధిలో కులమతాలకతీతంగా ప్రతి సంవత్సరం 10 మంది ప్రతిభ కలిగిన విద్యార్థులకు స్క్రీనింగ్ టెస్ట్ పెట్టి, సెలెక్ట్ చేసి సొంత ఖర్చులతో భారతదేశంలో ఎక్కడ కావాలంటే అక్కడ ఐఎఎస్, ఐపిఎస్ కోచింగ్ ఇప్పిస్తానని, 30 నుంచి 40 లక్షలు ఖర్చయినా తాను భరిస్తానని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సభాముఖంగా వారు తెలియజేశారు.అందరికీ ఆదర్శప్రాయుడు మహాత్మా జ్యోతిబా పూలే :- పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి :-మహాత్మా జ్యోతిబా పూలే అందరికీ ఆదర్శ ప్రాయుడు అని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. సామాన్య జీవితంతో అసాధారణంగా కృషి చేసిన మహాత్మ జ్యోతిబా పూలే వెనుకబడిన వర్గాల ఆశాజ్యోతి అన్నారు. సమాన హక్కుల కొరకు, అట్టడుగు జాతుల విద్యాభివృద్ధి కోసం.. సమాజంలో విప్లవాత్మక మార్పులు తీసుకొనివచ్చారన్నారు.

---

## జ్యోతిబా పూలే ఆశయాలు “తేదేపా”తోనే సాధ్యం

బద్వేలు సంఘసంస్కర్త,వెనుకబడిన వర్గాల ఆరాధ్యుడు,కులవ్యవస్థని కూకటివేళ్లతో పెకళించాలనే ఉద్యమానికి ఆద్యుడు,సామాజిక విప్లవకారుడు శ్రీ మహాత్మా జ్యోతిభా పూలే అని తెదేపా బద్వేలు పట్టణ అధ్యక్షుడు గుర్రంపాటి వెంగళరెడ్డి అన్నారు సోమవారం ఉదయం బద్వేల్ నియోజకవర్గ తెదేపా కార్యాలయంలో టిడిపి బీసీసెల్ రాష్ట్రఅధికారప్రతినిధి కొలవలి వేణుగోపాల్ ఆధ్వర్యంలో జరిగిన మహాత్మ జ్యోతిభా పూలే 195 వ జయంతి వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ముందుగా మహాత్మ జ్యోతిభా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారుఈ సందర్భంగా వెంగళరెడ్డి మాట్లాడుతూ....దేశంలో మొదటిసారిగా దళితులకు,బాలికలకు, స్త్రీలకు పాఠశాలలు ప్రారంభించిన ఆశాజ్యోతి. విద్యతోనే జ్ఞానం అభివృద్ధి సాధ్యమని నమ్మి ఆచరణలో పెట్టిన మహనీయులు జ్యోతిబా పూలే అని, దురాచారాలకు వ్యతిరేకంగానూ,వివిధ వర్గాల సమస్యల పరిష్కారం కోసం ఆయన చేసిన ఉద్యమాలు నేటి తరాలకు ఆదర్శం అని ఆయన పేర్కొన్నారువేణుగోపాల్ మాట్లాడుతూ...పూలే ఆశయాలు తెదేపాతోనే సాధ్యమని,వెనుకబడిన వర్గాల సంక్షేమ,అభివృద్ధి కోసం తెలుగుదేశంపార్టీ తీవ్రంగా కృషి చేసిందని,స్వర్గీయ నందమూరి తారక రామారావు,మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ల సారథ్యంలోవెనుకబడిన(బిసి)వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని ఆయన గుర్తు చేశారుఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి మిత్తికాయల రమణయాదవ్,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ సమ్మెట అబ్రహం, తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ జహంగీర్ భాష,తేదేపా నాయకులు గంటా వెంకటయ్య యాదవ్,కోడూరు లక్ష్మీనారాయణ,టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్రకార్యదర్శ బోరెడ్డి జగదీశ్వర్ రెడ్డి,నాయకులు గొడుగునూరు సుధాశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## మొట్టమొదటి సామాజిక విప్లవ పితామహుడు మహాత్మ జ్యోతిరావు పూలే

బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే

:- శ్రీ జెంగిటి లక్ష్మీ నరసింహా యాదవ్



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే గారని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ జెంగిటి లక్ష్మీ నరసింహ యాదవ్ గారు ఆయన సేవలను కొనియాడారు. జ్యోతిరావు పూలే గారు అణచివేతకు గురైన బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి వారి సాధికారత కోసం కృషి చేసిన మహనీయుడని, విద్య, వివక్ష, పేదరికం, ఆర్థిక అసమానతలను నిర్మూలించడానికి ఎంతో కృషి చేశారని. పూలె గారు వితంతు పునర్వివాహం గురించి చైతన్యం తీసుకు వచ్చారని శూద్రులకు చదువు నేర్పించాల్సిన అవసరం ఉందని అప్పటి బ్రిటీష్ పాలకులతో పాఠశాలలు ఏర్పాటు చేయించారని కనుక సమాజంలో నిమ్న జాతులు, స్త్రీలు, కార్మికులు, కర్షకులు ఎలా దోపిడీకి గురవుతున్నారో ఎలా అణచివేయ బడుతున్నారో చూసి వారికి ప్రతిఘటన మార్గం చూపించారని ప్రతి ఒక్కరూ కృషి పట్టుదలతో పూలే గారిని ఆదర్శంగా తీసుకోవాలని లక్ష్మీ నరసింహ యాదవ్ గారు తెలియజేశారు. ఈరోజు మహాత్మా జ్యోతిరావు పూలే 195 వ జయంతి సందర్భంగా పాన్యం నియోజకవర్గం కల్లూరు మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో మహాత్మా జ్యోతిరావు పూలే గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190